వున్నదా లెదా యీబట్టబయలు చెయ్యనుచయ్యదు చేయించను చేయించదు యీబట్ట
బయలుకు వక్కటయిన వికారము వున్నదా లెదా. యిబట్టబయలుకు వక్కవికారము
లేదు సార్వకాలం వక్కతీరుగావున్నదా మరివకతీరుగావున్నదా సర్వకాలముయీ
తీగ్గువున్నది అలాగెవుంటుంది యిబట్టబయలు సకల దేశాలయందు సమంగవున్న

కా వుంన్నది యీశరీరంవలె కాదుగదా యేశరీరాంన్ని క్షణమయినా నమ్మరాదు సంపూర్ణ
వారిని చెరిచేది మూలంలేని యీశరీరం అంటేని గాని యేమిలేదు ఈ బట్టబయలు సమస్త
దిక్కుల వుంన్నాది శరీరాలలోపట లేదు బయటలేదు ఆబయలు చోరదు చోరదు వెళ్ళ
వెళ్ళదు తనవుతాను చలించక స్వతస్సిద్ధమై వుంన్నది యెంన్నటికి నశించ ఆకలిలేదు
దప్పిలేదు యెంన్నటికి భోంచెయ్యదు మాటాడదు తలాలేదు కాళ్ళులేవు అందుకేగురు
వాక్యం మూలంలెని గుతేంరిగా శరీరం యేమిలెదని సిద్ధాంతం సిద్ధాంతమై రాద్ధాంతం
మొదలు యేమిలెదు కొనయేమిలెదు యీశరీరాంన్ని యేలాగునమ్మదంటె వేశనమ్మితిరి
కలలోయేనుగను యినుపగొలుసులతో కట్టివేసుకొని దాణాపెట్టుతుంచూ చెరుకుమో
పులుకొని వేసుకుంచూ ధరరావలెనని కావలి పండితె ధరవచ్చి రూపాయలసంచులు
అడిగినట్టు యిస్తామనిమంచి సమయాన మేలుకుంటె యేలాగో అలాగే యీ మూలం
లెని గుతేంరిగుశరీరం యింతెకాని మనము అనుకున్నట్టుపడెదికాదు మొదలు ఆధరు
వులెదు కొనకు ఆధరవులెదు వున్న బట్టబయలను యీశరీరం బోలెపట్టను మూలంలెని
యీశరీరం అనేక అబద్ధాలు ఆడింది నంమ్మకపొయ్యేరు అనిశాస్త్రాలుచేసి యింట్రిం
టూ పెట్టింది మూలంలెని యీగుతెంరిగేశరీరమె అనేకభావలు నేర్చుకొని సమస్తము
యిన భావలచాత గ్రింధాలురచించి పాంచాలపువారు కౌతుకం నగలుచేసినట్టు చేశం
ది విచారిస్తె కందు వెండి యెనిమిదోవన్నె యేడోవన్నె బంగారంయాత్రిం యెక్కడలె
దు మూలంలెనియీగుతెంరిగశరీరం యేమిలెదు గనక యిటువంటి శరీరంచాత పుట్టని
చావని బట్టబయలు సాధ్యం అవుచుందిఅని యేలాగునంమ్మి గురుకటాక్షంతప్పవిడిచి
యీశరీరంచాత సాధించుతానన్నె మూర్ఖుండవిడిచి గురుకటాక్షం శీఘ్రింగా సంపాదిం
చుకొని భ్రాంతిలెని బట్టబయలు అయి కాలంగడిపినవాడు ధన్యుడు యీబట్టబయలు
వుంన్నదో లెదోఅని అనుమానంలెక వుండజూచి మూలంలెని యీగుతెంరిగె శరీరం
యేమిలేదని క్షణమయినా మరువక కాలం గడిపినవాడు భ్రాంతిలెనివాడు అనిరాద్ధాం
తం రాద్ధాంతమై సిద్ధాంతం సకలశాస్త్రాలు వోడియలోస్తె యీఅభిప్రాయం బైటబ
డ్డాది యీఅభిప్రాయము చేత నేఅనేకమంది భ్రాంతిలెనివారు అయినారు యిదిగాకమరి
వకటి సంమ్మెనా భ్రాంతిఅధికమయి సుఖదుఃఖ సముద్రములోబడి మునిగితేలదు శరీ
రంలేని గురుసాంప్రదాయంమాచి శరీరానకు నాకు మూలంయేమి అనిఅడిగి యీశరీ
రంవుండగానె చుకొని పుట్టనిచావనిదియెక్కడవుంన్నదిఅనిఅడిగి కొనకుప్రవేశించెటందుకు

స్తానంయేమి అనిఅడిగి యీరెండువుండఁగా మకొని పుట్టనిచావనిది యెక్కడవుంన్నది అని అడిగి సాక్షిసర్వకాలం వక్కటిరుగా యీలాగుఅయ్యేనని అడిగి క్రియాశూన్యం యీలాగు జన్మభ్రాంతియీలాగు పోశిపోయ్యే సార్వకాలం శరీరంలేక యీలాగువుండ రాందేమి యేమిలెనిబట్టబయటలో యేమిలేకవుంటె విచారణఫలం యీగు శేరిగశరీ రంలో కొంచ్చంఆశపడ్డా వికారంతప్పదు యేమిలేనిదానిలో గురువాక్యంచాత యేమి లేకుంట్టె పరిపూర్ణమై చలించక వుంన్నది పట్టకద్దు విడువవద్దు యేమిలెదని యీలా గంట్టె అలాగునకువద్దు సార్వకాలంక్రియాశూన్యమై చేశశరీరం యేమిలేకుంటె చే శేదియేమి చేశేదివున్నదని గురువాక్యం వినకముందు భ్రాంతివుండే యిప్పుడుగురువా క్యం మూలంలెని యీగు శేరిగశరీరం యేమిలేదు అని పరిపూర్ణమైన అచలమైవుండె మళ్లాఅడిగేటందుకు ఆశలేదు యీశరీరం తీసివేసిన తరువాత యేమిటిచాతఅడుగ యే మిలెనిశరీరాన్ని తెచ్చుకొన్నాదాక యేమి అడెదాక యేమి మంచిగదువుఅయినా మా టలాడదు శిష్యుడుమాధుడు అయినా మంత్రించెప్పి తంత్రంలో కలిపితెపాయ లేకుంటే రుద్రాక్షలు ధరించిజాసరే దొంగశిష్యుడుఅయినా లింగధారణచేశేది మరివ కటి అయినా చక్రాంకితంచేశేద మరీభుట్టివాడు అయినా అగ్నిహోత్రాలు చేయిం చ్చేటిదేవతార్చనచేశుకొమ్మని చెప్పెదికాశీమొదలుజగన్నాథం జగన్నాథంనుంచిరామేశ్వ రంకొప్పుంగాపోయిరమ్మనేది వుంన్నదివున్నట్టు మూఢులకు తెలపకూడదు బట్టబయలు పుట్టని చావనిది అని అందరికి యధార్థమే యెవ్వరు యెరుగరూ అందరు యీబట్ట బయలులోనే వుండి యీ బట్టబయలు యింతదొడ్డదని యెరుగరూ యీబట్ట బయలు అచలంబని యెరుగరూ యీ బట్టబయలులోనె అందరువున్నారు. యీ బట్టబ యలు పుట్టనిచావనిదని యెరుగరూ యేమీలేని మూలంలేని యీ గుత్రిగొశరీరం నేను అని జ్ఞానమనే అజ్ఞానంచాత భక్తిఅనేఅభక్తిచేత వైరాగ్యమనేరాగంచేత యీ శరీరా న్ని ఘట్టిగాకట్టివేసుకుంన్నారు ప్రస్తుకాలనేసుంజలకు యింతేకాని యీశరీరానికి మూ లం యేమీలేదు. అని యెరుగరు కొనకుప్రవేశించేటందుకు స్థానంయేమీలేదని యెరుగ రు మధ్యవున్న వైవుంచుంది వెంటనే యేమీలేదని యెరుగరు యేమీలేదని అందరికియె రుకేవున్నాది. వున్నాగాని నిద్రఅని అబద్ధాలు అడుచారు యేమీలేదు గనక నేనిద్ర కొంచేమున్న కలఅనుపించుకొంచుంది గాఢనిద్రఅంటె యేమీలేదుఅనుట మూలంలేని

యీగు ర్తెరి గేశరీరం యేమీలేదుఅనుట అభిప్రాయం అలాగేసర్వకాలం యీ గుర్తెరి గే మూలములేని శరీరం యేమీలేదు అని నిశ్చయంగలవారు పరిశ్రాణమనె అచలమే వారు చలించేశరీరం యేమీలేదు గనక యీపుట్టనిచావని బట్టబయలువలన యీశరీరం పుట్టేలేదుకదా మతిపోటి మూలంవుండె దానిబయట పెడితె తుకుకలబడి చిన్నవాండ్లె తీసివేస్తారు ఆచార్యస్వాములవారు మూలంలేని యీ గుర్తెరిగేశరీరమె శరీరాలకు మూలంఅని గుర్తెరిగేదానికి వికారాలులేవు అని గుర్తెరిగేదానికి కర్మాలులేవు అని గుర్తెరిగేదానికి గుణాలులేవుఅని గుర్తెరిగేద వక్కటెఅని గుర్తెరిగేది భ్రాంచేయదు అని శరీరంవేరె గుర్తెరిగేది వేరేఅని అందరిచాత భంగపడ్డారు గుర్తెరిగేఅన్నం తించుండని అంన్నారు అందరు గుర్తెరిగేశరీరంఅని అన్నారు. అందరు గుర్తెరిగేద అన్నంతింటె అన్నంతించుందని అంన్నారు అందరు యీ మూలంలేని గుర్తెరిగేశరీరమనిఅంన్నారు యీగుర్తెరిగే శరీరం తనకుదానేవచ్చి తనకుతానె యేమీలేదు యీపుట్టనిచావని బట్టబయలులో యీగుర్తెరిగేశరీరం వున్నట్టువుండేది యేమీలేకపొయ్యేది స్వభావం దీని నిల్పేవారులేరు. తీసివేస్సవారు లేరు. యేమీలేనిబట్టబయలులో యేమీలేనివింత వున్నట్టు వున్నది గురుసాంప్రదాయంవలన విచారిస్తె మూలంలేని యీగుర్తెరిగే శరీరం యేమీలేదు. పుట్టనిచావనిబట్టబయలేవున్నది సార్వకాలం వక్కటీరే గురుమూలంగ యేమీలెని గుర్తెరిగేశరీరం యేమీలేదు. అని వినంగానె అచలంస్వతస్సిద్ధం స్వతస్సిద్ధమై వున్నదానికి మూలంలెని యీగుర్తెరిగె శరీరం యేమీలేదు అని చెప్పంగానె పుట్టనిచావనిది మొదలుకొనలేనిది రాకడపోకడలెనిది సకలదేశాలయందు సార్వకాలాలయందు సమస్తమయినవస్తువులయందు తనకుతానె స్వతస్సిద్ధమై చలించక సర్వకాలం వక్కటీరుగ శరీరంలెకవున్నది.మూలంలెని యీగుర్తెరిగెశరీరంనుంచి సర్వము తోచి యీశరీరంతోటే అన్నిపోయినవి వున్నదానికి తోచలేదు పోనులేదు యేలాగవున్నదో అలాగే వున్నది గురుసాంప్రదాయం దొడ్డదిఅనునవఫలవభ్రాంతిరహితం అవుచుండిగురుసాంప్రదాయకంలేక-తనకల్పన ఆయన మూలంలెని యీగుర్తెరిగే శరీరంచేత సాధ్యంకాదు సాధనసాధ్య పరామర్శరహితమైనది గనక మూలంలేనియీగుర్తెరిగేశరీరం సకలకర్మాలకుమూలం మూలంలేని యీగుర్తెరిగే శరీరమేబ్రహ్మలింగం భూమహాలింగమే నక్కనారాయణ అందరు మూలంలేనియీగుర్తెరిగేశరీరంమోక్షమకవున్నారు యెన్నటికి కచటలేదు శిఘ్రంగశరీరంలేనిగురుసాంప్రదాయంకమకొన్ని మూలంలేనియీగుర్తెరిగేశరీ

రం యీలాగు వచ్చినదని అడిగి యదార్థంగ చెప్పితే నమ్మి శీఘ్రంగ కమక్కొకవశ కమక్కొక శరీరం నిల్పుకొని సాధనచేశితే కోటిశరీరాలచేతనయ్యినా పరిపూర్ణం సాధ్యంకాదు. తనకుతాను స్వతస్సిద్ధమై వున్నదిగనక రెండోదివున్నదని రెండోదా నికిభ్రాంతి అందుకే బట్టబయలు వున్నదా లేదా అని అడిగేది ఘట్టిగా వున్నదిఅనిన యేశరీరానకు మూలంయేమిలేదు వున్నదిఅని అందరు గడ్డితిన్నారు తిని తింటున్నారు శంకరాచార్యులు దేహాదిపదార్థాలను గుర్తింగే క్షేత్రజ్ఞస్వరూపమనే పరాప్రకృతి ని ఆత్మఅని అబద్ధంఆడియీఆత్మేపరబ్రహ్మస్వరూపమని అన్నాడు అయమాత్మబ్రహ్మ అనే అబద్ధాల శృతిముందర పెట్టినాడు అబద్ధాల లెస్సావిచారిస్తాము గుర్తెరిగ క్షేత్ర జ్ఞస్వరూపమే పరబ్రహ్మఅయితే క్షేత్రమెందుకు పరబ్రహ్మస్వరూపముకాదు బ్ర హ్మజగత్కారణం గనక క్షేత్రజ్ఞస్వరూపమయిన ఆత్మకు బ్రహ్మకు వేరుగానట్టె బ్ర హ్మకార్యమయిన క్షేత్రానకు వేరులేదు సర్వంబ్రహ్మస్వరూపమే కార్యకారణాల కు యెన్నటికి భేదంలేదు బ్రహ్మసత్యం జగత్తులేదనుట యెందుకు సర్వంగుర్తెరిగ బ్ర హ్మస్వరూపమె గుర్తెరిగ చైతన్యమనె జ్ఞానస్వరూపంనిబద్ధి కర్మలు అబద్ధం అనియెం దుకు మొరగవలె గుర్తెరిగే శరీరం చైతన్యం నిర్గుణం శరీరాలు సగుణంబని యెందు కు మయ్యవలె దేహాదిపదార్థాలను గుర్తెరిగే బ్రహ్మస్వరూపరూపం శాశ్వతమయింది దేహాలు అసత్తుయేమిలేదుఅని యెందుకు వదురవలె రెండోది యేమిలేదు అవిద్యఅని యెందుకు అనవలె ప్రకృతికంటె పరమని యెందుకఅనవలె శుక్తియందు రజితంతో చినట్టు తోచినదని యెందుకుఅనవలె హోటివున్నది హోటిలేదు అనియెందుకనవలె క్షరోపాధి అనియెందుకుఅనవలె అక్షరోపాధి అనియెందుకనవలె జగత్తుకు కారణం వున్నంతసేపు కార్యాలుయెందులేకపోవాలి సరే యీలాగవుండని గుర్తెరిగ పరబ్ర హ్మమే శరీరమైయుండే శరీరాలని పుట్టించిండె పరబ్రహ్మ సాన్నిధ్యంవలన ప్రకృతిక ల్పించిండె గుర్తెరిగేపరబ్రహ్మకు వికారాలులేవు అన్నావు వికారాలు యెవ్వరికి అశ తజఅన్నావు అభోక్త అన్నావు రెండోదేమి అబద్ధం రజ్జువందు సర్పభ్రాంతితోచిన ట్టు తోచింది యేమివున్నదిఅని భ్రాంతి కలకుమూలంవున్నది అనెవారు కలలోవా రి కలలోవున్న మాటమాటకుపాటీలెదు శంకరాచార్యులపాండిత్యమునకు పాటిలేదు గలవచ్చినపురుషునినమ్మవలెగాని మరిహోటినమ్మటందుకుఅక్కరలెదు అందుకేశంకరా చార్యులదిహోఅవతారంగానిపుట్టిచావనిపరిపూర్ణులని అనుకోరాదు కృష్ణావతారం

కామాంతకారంగులనే పుట్టించావని పరిపూర్ణులవుతే జగత్తుకు మూలంవున్నదని యీలాగు
రెవ్వరయిన మధ్యవచ్చి మధ్యనె యేమిలేక పొయ్యే అప్రమాణీకుడు ఆడె వాక్యాలవలే
వుంన్నాదికాని వున్నదివున్నట్టుపడేయుక్తి కాదు. యిటువంటిఅప్రమాణంవలన యేమిలాభ
మొకాని బహుశ్రమపడ్డాడు దీన్నుంచి ప్రజలకుసుఖంలేకపొయి తనకు మహాపాపంఘటిం
చె జగత్తుకు కారణంవున్నదని పెద్దఅబద్ధంఆడి అందరిని అడవిలోకల్పి సంకరులచేశిరి పక్కా
టె పక్కాటె అని గుర్తెరిగే చైతన్యం నిబద్ధిఅని అందరుపక్కాటె అని దేహాలు యేమీ లేవు
అని శంకర్లుచేశిరి గుర్తెరిగేశరీరం పక్కాటెఅని నమ్మినవాండ్లకు నరకంతప్పకపొయి స్వర్గం
యిటువంటిది శరీరాలకల్ల పక్కాటె శాబాసు శంకరాచార్యులవారు జ్ఞానంనిబద్ధి ఖర్మా
లు అబద్ధంఅంటె గుర్తెరిగేజ్ఞానం వున్నంతమట్టుకు కర్మాలు వదలనేవదలవు ఆచార్యస్వా
ములవారు మహాచదువుకున్నవారేకాని వారిమార్గం అబద్ధాలమార్గంఅని చాకలవాడు వొ
ప్పకపొయి ఛీ యీగుర్తెరిగేజ్ఞానం వున్నంతమట్టుకు కర్మాలు పోనేపోవు అని మంగలవా
డు సంతోషపడకపొయె అయ్యో యెంతవెర్రిమాటఅన్నాడుఅనె లేనంగానె గుర్తెరిగేనే
నే మావెగవాణ్ణిఅని చెప్పలుయుందరవేనుకుని కుడుచాడు యీగుర్తెరిగేశరీరమేమాదిగది నే
నువున్నంతసేపు నామావెగతనంపోదు. నేను యీగుర్తెరిగేజ్ఞానం నేనయ్యాఅంటె యెవ్వరు
చారనివ్వరు యీగుర్తెరిగేచైతన్యంచెప్పలుకుట్ట వెట్టిమాటలు మెయ్యి యింతేకాని యీగు
ర్తెరిగేజ్ఞానం గవ్వకయినపనికిరాకపొయి అందుకెరావణాసురుడు సన్యాసివేషంవేసుకొని
స్త్రీలు దొంగలుకుపోయినాడు మూఢులకునొడ్డవెసీత భ్రాంతిరహితులకు యేమీలేదు సీ
తామూఢురాలు గన్క సన్యాసిఅని భక్తిచేత వూరికేవుంటే యెత్తుకపోయినాడు సన్యా
సి మొద్దులకుమొద్దు సన్యాసిని నమ్మరాదు మనిషని కుక్కనుకేసి రాత్రిదానితోనుసంసా
రంచేసి మళ్ళి కుక్కనుచేస్తాడట సర్వాత్మసన్యాసిని నమ్మరాదు. శరీరాన్నల్లనమ్మరా
దు సన్యాసిని మరినమ్మరాదు తమరుచెశిమందినిచెరిచేవాండ్లు ఛీఛీ సన్యాసులస్మరించ
రాదు జగత్తుకు కారణంవున్నదన్నవానిపాపం రెండోవానికిలేదు యింతఅన్యాయం కలకు
మూలంవున్నదని యెటువంటివాడన్నఅని తమకుతామేవచ్చినవారు మననుయెరుగుదురు మ
నమువారిని యెరుగుదుము వారురాకున్నా మనముయేమీలేదు. వారుయేమీలేదు కలరాక
మునుపుయీలాగువున్నదోఆలాగే సాధ్యకాలంవచ్చేటందుకు మూలంయేమీలేదుగదా యే
మీలేదు వున్నప్పుడు పాలించేటందుకు యెవ్వరువున్నారు అప్పుడుయేమీలేదు కొనకు శరీ
రంలేకుండ యెవ్వరచేశిరి కొనకుయేమీలేదు యిటువంటి శరీరానకు పరబ్రహ్మకారణమం
టే యెవ్వరునమ్మరు నమ్మిచెడిపొయ్యేమాత్రమే యీగుర్తెరిగేశరీరంవికారాలులేనిది అం

టె యెవ్వరునమ్మరు యీగుర్తెరిగేశరీరం వున్నదనిఅంటే యేలాగు మొదలుయేమి కొన
కుయేమీలేదు వున్నప్పుడు యేమయినా ఆశవున్నదేమొ అంటె చూస్తు వుండంగానెయే
మీలేదు మాటలు తినటం చెయ్యబట్టి నిబద్ధియేమోఅనిపిస్తుంది మూలంలేని యీగుర్తెరిగే
శరీరాంన్ని యేమిఆధరవు చూచినమ్మ అందుకె యీమూలంలేని యీగుర్తెరిగేశరీరం చేశి
న వ్యవహారానకు మర్యాదాలేదు పెద్దపులినిచూచి పశువులుఝణికినట్టు బలవంతమయిన శ
రీరాన్నిచూచి బలవంతములేని శరీరాలుఝణుకుచావి యింతేకాని కేవలంన్యాయంలేదు కే
వలం అన్యాయంలేదు చక్కికొద్దివ్యాపారం అడవిలో పెద్దపులివలె యెంతవారికి మూలం
వున్నదని భ్రాంతికద్దు యీశరీరానికి మూలంఘలానిదని యెవ్వరుగెలవలేదు అబద్ధాలు న
మ్మికకురావు అందుకే మొట్టమొదలు బట్టబయలువున్నదాలేదా అని అడుగవలె గట్టిగా
వున్నదిఅనెనా అప్పుడేభ్రాంతిలేనివాడు అవుచాడు అవుచాడుగాని యీశరీరానకు మూ
లంయేమయినా వున్నదాలేదా అని అడిగి శీఘ్రంగా తెలుసుకోవలె తెలుసుకుంటె మూ
లంవున్నది అనెనా కల్తసాంప్రదాయంఅని గ్రహించేది లేదుఅనిన దృష్టాంత పూర్వకంగా
సమాధానంచెప్పండిఅనేది అంటె యిదియెంత్త కడకు మూలంయేమీలేదు కలలోవచ్చి
యెంతపరితాపంచూపించినానిబద్ధిఅని నమ్మరాదు వెంటనేమేలుకొంటే వారికి మనముయే
మీలేదు మనకువారుయేమీలేదు తనకుతానె స్వతస్సిద్ధమైవున్నబట్టబయలు యేలాగువున్న
ది దానికి రాకడలేదు పోకడలేదు వునికిలేదు యేమిలేకపోవటంలేదు సార్వకాలం సక్కతీ
రె యిషువంటియేమీలేందానికి యేమిసాధించినా యేమీలేదు పుట్టనిచావనిది మొదలు
కొనలేనిది రాకడపోకడాలేనిది సార్వకాలం శరీరంలేనిది క్రియాశూన్యమైంది తనకు తానె
స్వతస్సిద్ధమైవున్నది యెన్నటికీ చలించనిది సకలదేశాలయందు సర్వకాలాలయందు సమ
స్తమైనవస్తువులయందు జ్ఞానకర్మాలులేక ఖర్మాలకు కారణమనేజ్ఞానం శూన్యమై జగత్తువు
న్నది లేనిదియొయగక నిత్యః సర్వగతః స్థాణుః ఆచలోయం సనాతనః అయిందియీబట్ట
బైలేకాని మరిహోటికాదు మూలంలేని యీగుర్తెరిగేశరీరం యేమీలేదు అని దృఢంవుంటే
చాలు సార్వకాలంసక్కతీరె పరిపూర్ణం తనకుతానె స్వతస్సిద్ధమై వున్నది గనక ప్ర
యత్నంలేదు యేదిప్రయత్నంచాయపోతుందొ అదేయేమిలేదు అందుకె మూలంలేని యీ
గుర్తెరిగేశరీరం యేమీలేదు అనిరెప్పపాటులో సఘంటకాలమయిన మరుపకవుండవలె వుం
డకపాయనా అందరివంటిభ్రాంతికుడే అవుచాడు యేరుచి అభ్యాసందారుఢ్యం వున్నా
కొద్దిఅనాయాసం మూలంలేని యీగుర్తెరిగేశరీరం ఆమర్ణాంవలె వున్నది గురువాక్యంచేత
సకలభ్రాంతిరహితం ఆప్రయుండి యీశరీరంవున్నాకొనెనా పోక్కటయినా భ్రాంతిపోదు

మూలంలేని యీగుర్తెరిగేశరీరంచాత సాధింతామని సాధనచేశినా యెన్నటికిసాధ్యంకా
దు యీబట్టబయలుతప్ప విడచిరెండోదియేమీలేదు యేమిలేనిది మూలంలేని యీగుర్తెరిగే
శరీరమె మొదలుయేమీలేదు కొనకుయేమిలేదు వున్నప్పుడు గురువాక్యంచేత మూలంలేని
యీగుర్తెరిగేశరీరంయేమీలేదు అనివున్నప్పుడు కనుక్కొనెనా వాడు ధన్యుడువున్నప్పుడు
కనుక్కొకపాయేనా అన్నిటివంటివాడె శరీరంలేని గురుసాంప్రదాయం అరుదు దాంమం
చెకాని సకలభ్రాంతిరహితంకాదు ఖర్మాలకుమూలం మూలంలేని యీగుర్తెరిగేశరీరమేకా
ని మరివొకటికాదు యీశరీరంతో కొంతమంచిఅని ఆశపడ్డ అదెవిషం కలలోవచ్చినరో
గయొక్క దంతాలకు ఆశపడితె మేలుకొంటెయేమీలేదు కలలోవచ్చినశరీరం కొంత
వుండి కొంతపోయిందే మేలుకుంటేయేమీలేదు ఆలాగె మూలంలేని యీ గుర్తెరిగేశరీరం
యే మీ లే దు అ ని గు రు వా క్యం చే త మే లు కుం టే యె ప్ప టి బ ట్ట బయలే
యీ బ య లే వు న్న ది యీ బై లు ను చూ డ కూ డ దు యీ బ య శ్రవ్వుం డె
వలె యీ దేహభ్రాంతి నిశ్చేషంగవదలవలె కంటిలోనెరుసువలె బాధపెడుచుంది అం
దుకె యీశరీరంలేని మార్గంకఠినం సులభం బుద్ధిమంతులకు సులభం వేషధారుకు కఠినం
కోటిమాట్లకు మూలంలేనియీగుర్తెరిగేశరీరంయేమీలేదు అనిసంతతం సార్వకాలంయిదిఅ
నుష్టానం యింతకంటెయెక్కువ గాయత్రీమంత్రం పంచదశీయింతకంటె తక్కువ పంచా
క్షరీ యింతకంటెతక్కువ అష్టాక్షరియింతకంటెతక్కువ యెన్నిఅయిన గురువాక్యంకంటె
తక్కువ యేదిఅంటె అదెల్లా గురువాక్యంకాదు మూలంలేని యీగుర్తెరిగేశరీరం యేమీ
లేదు మూలంయేమీలేదు మనకుయేమీలేదు వున్నప్పుడుయేమీలేదు సార్వకాలం యీబ
ట్టబయలె పక్కతీరుగానున్నది యేమీలేనిబట్టబయలులో యేమీలేకవున్నవారు భ్రాంతి
లేనివారు యీబట్టబయలుకు తనకువేరుగాకుండా యుక్తివుంటేసరి మూలంలేని యీగుర్తె
రిగేశరీరంచాత అదెనేను నేనుఅది అని భావనచేస్తె పనికిరాదు మొదలుకొనాలేక కాలం
బట్టబయలుఅయివుండవలె కఠినంకాదు గురువుకలతలేనివారుఅయితె సరి యీలాగంటే ఆ
లాగె నడచెగురువుపనికిరాడు నడిచెశరీరమెఅయివున్నాడు గనక విడచిగాభరాఅయివున్న
గురువుపనికిరాడు మూలంలేని యీగుర్తెరిగేశరీరమయివున్న గురువువున్నాడు సార్వకా
లంశరీరంచేత సాధనచేసేగురువు పనికిరాడు యేమీలేనిశరీరంనేనుఅనినమ్మినాడుగనక సా
ర్వకాలం యీ మూలంలేని గుర్తెరిగేశరీరం యేమీలేదు అని నమ్మికవున్న గురువుకావలె
యిటువంటిగురువుకు శరీరంలేదుగనక చెయ్యాచెయ్యడు విడువావిడువడు పట్టాపట్టడు శ
రీరమెలేదు చేసేది దేనితోటి అటయితే గోడవలెవున్నాడా గోడవలె గోడవున్నది శరీరం

లేకవున్న గురువేడి శరీరంలేకవున్నవారికి యిచ్ఛవుండదు యిచ్ఛలేకుంటె కేవలబట్టబయలు వారు కేవలబట్టబయలుకురాకడలేదు పోకడాలేదు లేదులేదుఅని నడిచేవారుకొందరు వుంనదివున్నదిఅని నడిచేవారుకొందరుఅన్నివిడిచేవారుకొందరుఅన్ని విడిచి గాక రాయేవారుకొందరు అందరికి యీగుర్తిరిగేమూలంలేనిశరీరమె శరీరంవదిలినగురువువున్నాడోలేడో వుండినావారితోకూడావుండిచూడవలెను చూస్తె శరీరంఅయివున్నది శరీరంలేకవున్నది తెలుస్తుంది వారుభోంచెయ్యంగా కనిపెట్టిచూడవలె నీళ్ళుత్రాగంగ కనిపెట్టిచూడవలె దేహమై పరివర్తించేదిదేహంలేక పరివర్తించేది తెలుస్తుంది శరీరంలేకవుండేవారిసామర్థ్యం చెప్పశక్యంకాదు సకలకౌతుకాలు శరీరంఅయివున్నవారిదగ్గరకద్దువారికంటె మాయకులువేరెలేరు ఛీ యిటువంటివారిసాహసం కలలోనయినాకూడదు స్వప్నకాలంకలలోవచ్చినదేహం మేలుకుంటే యేలాగుయేమీలేదో ఆలాగె మూలంలేని యీగుర్తిరిగేశరీరమె నేను యీ శరీరంశూన్యస్వరూపం అయినాగానివున్నది అని కలలోవచ్చినయేనుగను యినుపగొలుసుల తోటి కట్టివేసి కావలిపండుకుంటె మేలుకుంటే యేమీ దు అనితనకుతానె దృఢంవున్నట్టు వుండెనా యీశరీరమునందికిమూడ వునట్టువుంచుంది తనకువున్నదనిరెరుక లేదు స్వప్నకాలం శరీరంలేకవున్నాడుగనక శరీరంలేనియీబట్టబయలుకు శరీరంవున్నదియెరుక లేదుఅ ని యెరుక యేమిలేదుఅనియెరుక యీమూడువిధాలయెరుక యీగుర్తిరిగేశరీరానకె నా శరీరంనీశరీరంలేనిబట్టబయలుకుకాదు మూలంలేని యీగుర్తిరిగేశరీరంకంటె పాపస్వరూపం లేదు క్షరాక్షరోపాధిస్వయదోషస్వరూపమని ఆచార్యస్వాములవారు పదిహేనో అధ్యాయంభాష్యంలోఅన్నారు క్షేత్రం క్షేత్రజ్ఞస్వరూపంఅనుట అభిప్రాయం యింతేకాని ఆత్మనిబద్ధి. అనాత్మఅబద్ధం అనుటకాదు. ఆత్మ అనాత్మ వేరెవేరేఅనుటకాదు స్వప్నకాలం మూలంలేని యీగుర్తిరిగేశరీరంయేమీలేదు అనిఅభిప్రాయం పుట్టిచావనిబట్టబయలేకాని మరిహోటివున్నదని యన్నటికి సంశయంవద్దు యీశరీరాలకు దిక్కుయేమీలేదు యీ శరీరాలకు శరీరాలెదిక్కు మూలంలేని యీగుర్తిరిగేశరీరాలకు దేవుడుఅయినా దేవత అయినా దిక్కువున్నదిఅని కలలోనైనా నమ్మవద్దు యిటువంటిమాయ యీప్రకారాన వున్నట్టెవుండి చూస్తూవుండంగానె యేమీలేదు కలలోప్రపంచం తనకుతానెవచ్చింది తనకు తానెవున్నది తనకుతానె యేమీలేదు గురుకటాక్షంకలిగినదనుక తన్నుకుంచువుంచుంది తప్పనికలమేలుకొన్నట్టె మేలుకొనెనా పుట్టనిచావని బట్టబయలేవున్నది యేమీలేని బట్టబయలులోనే మొదలుయేమీలేదు గనక ప్రవేశించేటందుకు యేమీలేదు యీగుర్తిరిగేశరీ

గరే వున్నట్టేవుండి వెంటనే యేమీలేదు మొదలుకొనలేని యీ బట్టబయలుకు రాకడలేదు పోకడలేదు యీబట్టబయలే అచలం గనక యీబట్టబయలే సకల దేశాలయందూవున్నది సర్వాకారాలయందువున్నది సమస్తమయినవస్తువులయందు జ్ఞానశూన్యమయివున్నది పుట్టినశరీరాలకే జ్ఞానకర్మాలు యీబట్టబయలుకు యెరుకలేదు కర్మాలులేవు కర్మాలుకు మూలం యెరుక అనేజ్ఞానమేకాని మరిహోటిమూలంలేదు గుర్తెరుగక పక్కాలైతాకర్మాలు చేయబడదు గుర్తెరిగేజ్ఞానంవున్నంతసేపు కర్మాలుతప్పవు గుర్తెరిగేచెయితన్యమనేజ్ఞానం నేనుఅని గుర్తెరుంగగానె కర్మాలుపారిపోవు జ్ఞానములేని యీబట్టబయలు యేమికర్మాలుచేస్తుంది గుర్తెరిగేశరీరం పుణ్యాపాపాలకుమూలం శరీరాలకుమూలం మూలంలేని యీగుర్తెరిగేశరీరమెకాని పుట్టిచావనిబట్టబయలు యీశరీరానకు మూలంకాదు యీ బట్టబయలుకు యెరుకలేదుగనుక కర్మాలుచెయ్యదు సకలవినోదాలు మధ్యనిచ్ఛకాక్షేపువున్నట్టువుండి వెంటనేయేమీలేకపొయ్యెని మూలంలేని యీగుర్తెరిగేశరీరంయొక్క పరిభావమేకాని రాకడపోకడాలేనిబట్టబయలుకు సుఖంలేదు దుఃఖంలేదు మూలంలేని యీ గుర్తెరిగేశరీరం యెన్నితిప్పలుబడ్డా యీబట్టబయలు యేమీఅనదు యీబట్టబయలులోనే తనకుతానె వచ్చి తనకుతానెవుండి తనకుతానె యేమి లేదు గురుకటాక్షంచేత యీ బట్టబైలు సాక్షాత్తు శివుడుఅని తెలిసె మూలంలేని యీగుర్తెరిగేశరీరం యేమీలేదు అని నిరహేతుకజాయమానకటాక్షం దాసుడైననాయందు ప్రసరించెనా నేనుబ్రహ్మను అనెఅఘాత్వం చెడి దాసత్వం వదలి బట్టబయలే అవుమంటె ఆద్వైతంనమ్మైనా అడవిలోకలసియమలోకమనేశరీరమందు యముడికీఆయివుంచాడు బ్రహ్మత్వంపోవాలె దాసత్వంపోవలె బట్టబయలు అగుపడవలె భ్రాంతిలేకపోవలె మూలంలేని యీగుర్తెరిగేశరీరంనేను అని యన్నాళ్ళునమ్మివున్నా గురుకటాక్షం కలుగదు దేహంనేనుఅనేభావనలేకుండా యవ్వరుచెప్తారోవారేగురువులు మూలంలేని యీగుర్తెరిగేశరీరమె పరబ్రహ్మ మూలంలేని యీ గుగుర్తెరిగేశరీరమేదాసుడు బ్రహ్మకుదాసత్వంకద్దు దాసునికి బ్రహ్మత్వంకద్దు రెండు సమానమే మునుపుబ్రాహ్మడు రెండోసారి బిక్షుకుబ్రాహ్మణుడు బిక్షంసమానమే ఒకేయొక్కనతక్కువ బ్రహ్మఅయినా సుఖదుఃఖాలుతప్పలేదు దాసుణ్ణిఅన్నా సుఖదుఃఖాలుతప్పలేదు రెండూవక్కయొడ్డే భ్రాంతిరహితంబ్రహ్మత్వంచాతకాదు దాసత్వముచేతగాదు. యిద్ద: రూపరతంత్రులే పుట్టనిచావనిబట్టబయలు యెవ్వరూ(యెరుగరు). కాలు జ్ఞానకర్మాలులేనిబట్టబయలుకు శరీరం యెన్నటికిలేదు ఛీ బ్రహ్మత్వంభ్రష్టుదే దాసత్వంభ్రిష్టుదే రెండు అహంకారమే మూలంలేని యీగుర్తెరిగేశరీరంయేమీలేదు యీవాక్యంచేత అహంకారము

గిసిపోయె పుట్టనిచావనిబట్టబయలు యిటుబడె యీలాగు కనుక్కొన్నవాడు భ్రాంతిలేని వాడు సుఖదుఃఖాలకుమూలంమణిగిపాయె మతంసమ్మతమాయె అన్ని మూలంలేని యీగుర్తిరిగేశరీరానకే యీమహిమలన్ని అందరికితెలిసె యీకలనమ్మరాదు వొక్కటే కల మేలుకొంటే పుట్టనిచావని అచలమనివ్యాపకం అరిచేతిలో వైకుంఠమనేపేరుచేత బట్టబయలు అనివున్నది ఆబట్టబైలే వైకుంఠం ఆబట్టబైలు చేయదు చేయించదు ఆబట్టబైలు దుస్వాతంత్రం లేదు పరతంత్రంలెదు యేలాగువున్నది ఆలాగేవున్నది శరీరంఆగంతుకం వున్నట్టు వుండేది వెంటనేయేమీలేదు మూలంలేని యీగుర్తిరిగేశరీరం మాట్లాడితే భోంచేస్తే యేమో మహాత్తువున్నదిఅనుపిస్తుంది కలలోవచ్చినశరీరం గుర్తుగదా మాట్లాడదా భోంచెయ్యదా మేలుకొంటెయేమితాయె యేమీ మూలంలేనిగుర్తిరిగేశరీరానకువున్నసామర్ధ్యం పుట్టని చావనిబట్టబైలుకులేదు సకలసామర్ధ్యాలు మూలంలేనిగుర్తిరిగేశరీరానకే యీశక్తిరానకు యితరాపేక్షలేదు స్వతంత్రాలు యికయేమి అంటే నమ్మరాదు ఆధరవులేనిదిగనుక అవాంతరదొరతనం చేసేవారుచెయ్యించేవారు దొర చెయ్యనివారు చేయించనివారు దొరకాడు దొంగకాడు యిద్దరికిక్కద్దు యీకలలోనేదొరవచ్చినాడు దొంగవచ్చినాడు కొనకు యిద్దరు యేమీలేదు పుట్టనిచావనిబట్టబయలుసార్వకాలం వక్కటీరుగానెయున్నది చదువాచదువదు మరువామరువదు సార్వకాలంశరీరంలేకనేవున్నది మూలంలేని యీగుర్తిరిగేశరీరం

అన్నిపట్టింది పుట్టనిచావనిది మొదలుకొనాలేదు రాకడాపోకడాలేనిది సకలదేశాలయందు సార్వకాలాలయందు సమస్తమైనవస్తువులయందు తనకుతానెస్వతస్సిద్ధమై చెలించక సార్వకాలంవక్కటీరుగానెయున్నది మూలంలేని యీగుర్తిరిగేశరీరానకు యీబట్టబయలుకుకొంచమైన సంబంధంలేదు మూలంలేని యీగుర్తిరిగేశరీరంయేమీలేదు యీ బట్టబైలు చలించక తనకుతానెస్వతస్సిద్ధమైవున్నది రాకడలేదు పోకడలేదు సార్వకాలంవొక్కటీరే యీశరీరపుజోలియీబట్టబైలుకుపట్టదు బట్టబైలుజోలి మూలంలేని యీ గుర్తిరిగేశరీరానకుపట్టదు యీశరీరంయొక్కవికారాలు బట్టబైలుకులేవు సార్వకాలం యీమూలంలేనిగుర్తిరిగేశరీరంయేమీలేదు యీబట్టబైలుశాశ్వతంగావొక్కటీరుగావున్నది వచ్చినదానికి పక్కబైటివికారంలేదు యిన్నాళ్ళు యీమూలములెని యీగుర్తిరిగేశరీరం నేను అని నమ్మియున్నా భ్రాంతిపోదు యధార్ధంగాయీబట్టబైలువున్నవి అనిదృఢంయీశరీరానకు యేమీ మూలంలేదనినిశ్చయం యీశక్తిరానకుకొనకుప్రవేశించేటందుకుస్థానంయేమీలెదనినిశ్చయంవున్నంతసేపుయీశరీరానకునిక్కరయెవ్వడులెదనిదృఢంవెంటనెయేమీలెదుమూలంనయీతేగుర్తిరిగేశరీరంయొక్క స్వభావంయిటువంటిదిఅసంవిమ్మకలలో తనకుతానెవచ్చిత

కుతో నేవుండేతనకుతానె ఆశ్నితినె దాణాలనెవిదాణాలనెఅన్నంతి నేవిఅన్నంతినెగడ్డితి నేవి గడ్డితీగె పండులుతి నేవి పండులుతినె పాలుతాగేవారుపాలుతాగిరి సురతాగేవారు సురా తాగిరి మాంసంతి నేవారు మాంసంతినిరి యీవారిస్త్రీలతోవారుకూడావుండి వారిస్త్రీలతో వీ రు వీరిస్త్రీలతోవారు సంతోషపడుకుంచూ గుర్రాలుతోమేవారిభార్య చక్కందిఅని ఖో రచూచి దాంతోసహవాసంచేసే గుర్రాలుతోమేవాడులెస్సవుంటే రాజుభార్య వాని చూచి వానితోసహవాసంచేసుకుం మా కాలంగడుపుకుంచూ ఆచారంఅని అనాచారంతి ని మందికితెలుప్రకుంచూ మేమెయెక్కువ మీరెతక్కువ అనిఅనుకుంచూ మాఆచారం దొడ్డని మాఆడవాండ్లు తప్పంటివాండ్లు మీయింటివంటియిల్లూ యవరియిల్లూలెదని మా మొగవాండ్లకు సంతోషంఅని వచ్చినవారితోటి మామొగవాండ్లు మహాభ్రష్టాకారివాండ్లు పగటివాళ్లమాతోటిమాట్లాడకుండ్రి మమ్ములచూడకుండ్రి మాసంగతిచొప్పున మెమె వస్తా ము మీరుమాత్రంసంగతిచొప్పున నడచుకోండ్రి అని నిబంధనచేసుకొనియీప్రకారాన కల కుమర్యాదా యరుక లేకుంటెసరి వారికివారె మనకుమనమే మూలంలెనియీగుర్తెరిగేశరీరం యేమీలెదు గనక యీ మేమీలెనిది తనకుతానె స్వాధీనంకాదు మందితనవంటివారెగనక మందిస్వాధీనంలెదు వున్నంతసేపు పెడితె తినేటందుకుపుట్టిది సమయంపస్తెయేమీలెదు పెట్టిపెట్టిచెడిపొయ్యేదేకాని తనకు యేమీలెదు మూలంలెని యీగుర్తెరిగేశరీరం తిన్నం తసేపె తిండిలెకుంటె అడ్డంపడె అందుక మూలంలెని యీగుర్తెరిగేశరీరం నేనుఅని న మ్మివుండరాదు నమ్మక యేమిచయ్యా మూలంలెని యీగుర్తెరిగేశరీరంయేమీలెదు అనిసం తతం సాక్ష్యకాలం యరుకతెగక జ్ఞాపకంవుంచుకొని కాలంగడిపినవాడె భ్రాంతిలెనివాడు వా డె పుట్టించాలని బట్టబైలు కల కొంతనిబద్ధి కొంతఅబద్ధం అని ద్వంద్వాలునమ్మినా అడ వి లోకలశి తోడుమున్నటికిరాడు సాక్ష్యకాలంయీ మూలంలేని యీ గుర్తెరిగేశరీరంయే మీ లెదు అని భ్రాంతిపోయినాక మరణంవచ్చినదాకా విడువక రెప్పపాటులో సకలకాలమై సమయక వున్నవాడెబంధమోక్షరహితుడు వాడెక్రియాశూన్యుడు వొక్కశరీరం యేలా గో అన్నిశరీరాలు ఆలాగే మూలంలెని యీగుర్తెరిగేశరీరంలో కొంచంనిబద్ధి అనుకొన్న వాంకిభ్రాంతిపోదు తిండిఅన్నిశరీరాలకుసమానమే మనిషికిమాటలుయెక్కువ మూలంలెని యీగుర్తెరిగేశరీరంయేదిఅభ్యాసంచేస్తె అదికొందరికి లెస్సాఅభ్యాసంఅవుచుంది కొందరికి కొంచంఅవుచుంది సూక్ష్మబుద్ధికొద్ది యింతేకాని యీశరీరంలోశాశ్వతమైనది కొంచంలె దు శాశ్వతమైనది మొదలుకొనలెక రాకడాపోకడాలెక శరీరంయెన్నటికిలెక తనకుతా నె సర్వకాలం వొక్కతీరుగవున్నది సాక్షకాలాలయందుశరీరంలెక నేవున్నది సమస్తమయి

న స్తువులయందు ప్రవేశించక తనకుతానె శరీరంలేకవున్నారి శరీరంలెదుగనక యెరుకలేదు కర్మాలులెవు గుర్తెరిగేటివుంటేనేగాని కర్మాలులెవు గుర్తెరిగిగాని కర్మాలుచెయ్యరు కర్మాలులేకుంటేశరీరాలులెవు యెరుకాలెదు కర్మాలులెవు కలలోశరీరాలువచ్చినవి ఆశరీరాలు గుర్తెరుగుగనక సకలకర్మాలుచేసినవి గుర్తెరుగకుంటె కర్మాలుపుడుచావెజ్ఞానంమం చేకర్మాలు కర్మాలకుమూలం యీగుర్తెరిగేజ్ఞానమే జ్ఞానంనిబద్ధి కర్మాలుఅబద్ధమని యేకలలోనేనక్కసన్యాసిఅన్నాడు ఆసన్యాశి అప్రమాణీకుగా మేలుకుంటె ఆసన్యాసియేమాయ యేమీలెదు యీగుర్తెరిగేజ్ఞానమేమాయ యేమీ లెదజ్ఞానం యేలాగునిబద్ధి కర్మలుయేలాగుఅబద్ధం జ్ఞానంవున్నంతశేపు కర్మలునిబద్ధె జ్ఞానంమణికితే కర్మాలుమణుగుచావి అంతపర్యంతంకర్మలులెకపోవు జ్ఞానభ్రాంతిపోయినవిడువబట్టను జ్ఞానభ్రాంతి వుండేనా కర్మాలువిడిచినాపోవు జ్ఞానమెకర్మలకుమూలం గుర్తెరిగితెకానికర్మలుచెయ్యరు గనక గాఢానిద్రలోమూలంలెని యీగుర్తెరిగేశరీరంయేమీ లెదు అప్పడుగుర్తెరిగేజ్ఞానంలెదు కర్మలులెవు వ్యావహారమెలెదు సరేకదా సార్వకాలంఅలాగే మూలంలెనిఈగుర్తెరిగేశరీరంయేమీలెదు లేకవుంన్నవారికి వ్యవహారంలేదుకతా వ్యవహారంలెనెలెను శరీరంలెకుంటె యేమీలెదు వుత్తబట్టబైలె యేమీ లెనిదానిలో యేమీ లెదుగదా యేమీలెదు ఈ శరీరంతోటేజ్ఞానకర్మాలు శరీరంలెకుంటేజ్ఞానమెలెదు గనక కర్మాలుపుట్టనేపుట్టవు అందుకె గురువాక్యంకంటెదొడ్డనిరయేమీ లెను యేమీలెనుఅనేటందుకు మూలంయేమీలెదు వ్యవహారమెలెదుగనక గురువలు శిష్యులకు యెలాగుతెలుప గురుసేవచెయ్యంగా చెయ్యంగా జాడాదొరకదు జాడాదొరికినావ్యవహారమెలెదు అందరివలెనెవుంచాడు మూలంలెని ఈ గుర్తెరిగేశరీరంయెమిలేదు సార్వకాలం శరీరంలెకవున్న వారుగనుక వ్యవహారానకు మూలంయేమీలెను అనిదృఢంవున్నవారికి ఫన్నాగిఅని అనేటంనకు మూలంయేమీలెదు లెదులెదుఅనేటంనకు యేమీ లెను యెమీ లెదనేటంగనకుమూలంయెమీలెను పుట్ట చావనిని మొదలుకొనలెనిది తనకుతానె స్వతస్సిద్ధమై చలించకసార్వకాలం వక్కటీరేవున్నది సకలదేశాలయందు సార్వకాలాలయందు సమస్తమయినవస్తువులయందు శరీరంలెకనే క్రియాశూన్యమైతాను చెయ్యక చేయించక సార్వకాలంభోంచెయ్యక వొక్కటైనా వికారంలెక శాశ్వతంగావున్నది వ్యవహారంలెనిదానిలో వ్యవహారంవున్నట్టు మూలంలెని ఈగుర్తెరిగేశరీరంచేత తోచివుండె యిప్పుడుగురుకటాక్షంచేత ఈశరీరానకుకలలోవచ్చిన శరీరానకుకూడామూలంయేమిలెదు అనిచెప్పిరి దేనికిమూలంయేమిలెదనిచెప్పిరి కొనకు కలలోవచ్చినశరీరాలు యెక్కడికిప్రవేశించినావో అక్కడికెఈశరీరాలు పాయెననిచెప్పిరి చెప్పి

తె రెండుసమానంగా నేవుండె మొదలుయేమీలేదనినిశ్చయమాయె వున్నప్పుడువున్నదే అని నాకుతోచివుండె ఆతోచటం కలలోవచ్చినది వీటికిసరిగనే యథార్థంగావుండి వ్యవహారం చేసి వెంటనె యేమీలేదాయె ఆలాగేయీశరీరాలయొక్కయునికి అని గురుస్వామి తెలిపితె ఆవునికి యీవునికి సమానంగావున్నట్టువుండి కొంచమైన యెక్కువతక్కువ వున్నట్టుతోచదాయె యిందుయేమిఅంటె అనేకభ్రమలుకద్దు కలలోసమానమని తెలిపితే చులకంగావున్నట్టువుండెగాని మూలంలేనియీగుర్తెరిగేశరీరం కలలోశరీరంమేలుకుంటే తనకుతానెయేమీలేదు అని నిశ్చయంవున్నట్టుకాదలె ననినాకుభ్రాంతికద్దు కలిగితెఆలాగె ఆయ్యె యీశరీరానకుమూలముయేమీలేదు అనినిశ్చయంవున్నదికదా వున్నప్పుడునిబద్ధిఅనుకోవటంభ్రాంతియేకదా భ్రాంతై నిత్యంకలలోవచ్చినయేనుగులు గుర్రాలు లొట్టిపిట్టలు వుంన్నావి యేమిలేదు ఆలాగే మూలంలేని యీగుర్తెరిగేశరీరంయేమిలేదు అని నిశ్చయంవుంటెచాలు పుట్టినిచావునిదితనకుతానెస్వతస్సిద్ధమైవున్నదిగనక ప్రయత్నమేమిలేదు మూలంలేని యీగుర్తెరిగేశరీరంయేమిలేదు అనినిశ్చయంవుంటె యేమిటిచేతపరియత్నంచెయ్య యే ప్రయత్నాలకుమూలంయేమీలేదు సకలకర్మాలకుమూలం మూలంలేని యీగుర్తెరిగేశరీరమేకాని రెండోదియేమీలేదు పుట్టినిచావనిబెట్టశైలుకువొక్కటైనాభ్రాంతిలేదు భ్రమకుమూలంకలకలకల్పనగాతుంటెశరీరమె లేనుగనక భ్రాంతిలే నేలేదు యెప్పుడుశరీరంలేకుంటె అప్పుడేభ్రాంతిలేదు గాఢనిద్రయెమూలంలేనియీగుర్తెరిగేశరీరంయేమీలేదు గనక వ్యవహారమెలేదు శరీరంరాంగానెసకలసిద్ధంయీకలలోనే అనేకభ్రాంతులుసిద్ధం గుర్తెరుగగానెభ్రమపుడుతుంది భ్రమవలనకర్మాలుచేస్తాడు శరీరంవలనగుర్తెరుగుటం కర్మాలు పుడునావి యీవొక్కశరీరంలేకుంటె కర్మాలులేవు జ్ఞానంలేదు జ్ఞానానకుకర్మాలకు మూలంశరీరమె యీశరీరానకు మూలంయేమిలేదు యేమీలేనిశరీరంయేమిచేసినా యేమిలేదు శరీరం చేసేసకర్మాలునిబద్ధిఅయితే గుర్తెరిగేదిసాశ్వతకాలంవుండవలె సాశ్వతకాలంగుర్తెరిగేదివుంటె కర్మాలువుండవలె కర్మలు జ్ఞానం రెండునిబద్ధిఅయితే శరీరంశాశ్వతంగావుండవలె వుండనే వున్నదిఅంటె కొడుక్కినొప్పివస్తె తండ్రి మంచంవద్దకూర్చుండి ఆపదపడవలె తల్లి ముత్తైదువయివుండవలె ఛీఛీ ఆపరిసంగంవిడువుండి యీశరీరానకుమర్యాదాలేదు యేమీలేనిది గనక యేమిలేనిశరీరానకుయేమీలేనిశరీరమెమూలము మూలంవున్నదని అందరుభంగపడ్డారు యీశరీరానకుమూలంవున్నదని అందరుమొరిగేమాత్రమేకాని యెవ్వరిమాట ముందరపడదు స్వామిభోంచేస్తాడని నైవేద్యాలుమాంపుమరికాని అన్నిభోంచెయ్యటమె నిబద్ధిఅయితే భోంచేసేదానికిపెట్టక బలుపపురాతికి యెందుకుమాపవలె కేవలంనల్లసర్పుగుండకుయెందుకు

కుచూపవలె కట్టెకుయెుందుకు చూపవలె ప్రతిమబిబ్బిఅయితే ప్రత్యక్షంగా శరీరంవుండగా
యెుకకర్మాలు లేనిరాగిప్రతిమకుయెుందుకుచూపవలె రుద్రాక్షకుయెుందుకుచూపవలె శ
రీరంలేనిదియెుండిదిఅని యెవ్వరికితెలియక శరీరాంన్నిగూర్చిజ్ఞానభ్రాంతి కర్మభ్రాంతి తగి
లింది మూలంలేని యీగుర్తెరిగేశరీరంయేమీలేదు అనినిశ్చయంగలవారె పరిపూర్ణులు
మూలంలేనియీగుర్తెరిగేశరీరంయేమీలేదుఅని యీలాగుఅంటె ఆలాగేనడిస్తెవారికిశరీరం
వున్నది అన్నవిడిచినావున్నది అన్నిచేశినావున్నది కొన్నిదొడ్డవి కొంన్నిచెడ్డవిఅని
చివిగ్రిహించి చెడ్డవివిడిచినవారికి మరీఘట్టిగావుంన్నది ఆలాగైతేయీలాగునడుం నడిమ
చేసితేమీ యేమో అందుకే మూలంలేనియీగుర్తెరిగేశరీరంయేమీలేదుఅని దృఘంవుంవ
వలె వుంటెయెుందుకు మూలంయేమీలేదు దృఘంవుండవలె అనితనకుతానెదృఘంవుంము
ది యిదిదృఢంకావడమెపరిపూర్ణానుభవం మూలంలేనియీగుర్తెరిగేశరీరంఆవరణంవలె వున్న
ది యీఆవరణంవేశేవారేకాతిశేవారులేరు లేనివారుఅయితేలేకుండాచేస్తారు వున్నవారు
అయితే మూలంలేనియీగుర్తెరిగేశరీరానకు దరువాజాకు తాళంవేశినట్టుతాళంవేస్తారు
నోట్లో మంత్రంవేశిచేతులోయోనిముద్రచూపుచారు యింతేకాని వున్నదివున్నట్టు సూచన
చెయ్యరు మొద్దులకుముందరచెడితెభోగంచేస్తారు భోగంచేశినట్టుఅనుభవం మూలంలేని యీ
గుర్తెరిగేశరీరంచాత అనుభవంకావలెనని అందరికి అభిలాషకద్దు మూలంలేని యీ గుర్తెరిగే
శరీరంలో కొంచంసత్యమనిఆశపడ్డా శరీరంయీవత్తువుంచుంది యీశరీరంలో కనుకొన్న
లేనని యీశరీరమెమెుకపెట్టింది విత్తనంవిడువకూడదని కపటవాక్యంనమ్మినవారు భ్రాంతి
లేనివారుఅవుచారా శరీరంవలనపుట్టినవి శరీరంవున్నంతశేవు చప్పట్లుకొట్టి అనేకసంకేతా
లు చేతులలోటిచూపుచారు తప్పవు శరీరజన్యంగుర్తెరిగేజ్ఞానం అజ్ఞానంవలనకర్మలుపుడు
చావి యింతేకానిశరీరంలేనియీపట్టశెలుకుయెుకకాలేదు కర్మలులేవు సాక్షాత్కారం పకృ
తీరే యీశరీరంయెుఘువంటిదిఅంటె సర్వశూన్యంయెుఘువంటిదో అఘువంటిది శరీరంలేకుం
టెయీలాగువున్నదో ఆలాగ పరిపూర్ణంవుంన్నది అందరుపరిపూర్ణులేకాని మూలంలేని
యీగుర్తెరిగేశరీరమనెఆవరణంచాత వుంన్నారు ఈఆవరణంఅనాయాసంగ కలలోవచ్చి
నమేనుగమేలుకుంటెయేమీలేదు అనితనకుతానెదృఢమైనట్టు మూలంలేనిఈగుర్తెరిగేశరీరం
యేమీలేదు అని దృఘంఅయెునా పరిపూర్ణం తనకుతానెస్వతస్సిద్ధమైచలించక వుంన్నది
యీశరీరంచేతసాధ్యంకాదు శాశ్వతమైనదిహోటీ యేమిలేనిదిహోటి విత్తనములేని చెట్టు
వున్నదిఅని యెువ్వరునమ్మి యెువ్వరునమ్మరు సన్యాసియేమీలేనివాడా వున్నవాడా
యేమీలేనివాడేసన్యాసి సన్యాసికిమూలంయేమి శరీరానకుమూలంయేమి అదేమూలం

శరీరానకు మూలం లేదు సన్యాసి శరీరముకనక యేమీ లేని శూన్యమె సన్యాసి అందుకె యేమీ
లేని జీవుడు వున్నాడు ఆత్మవున్నదిఅని అన్నాడు కారణం వున్నదిఅని అన్నాడు గుర్తెరిగె జ్ఞా
నం వున్నదని అన్నాడు అజ్ఞానం లేదుఅని అన్నాడు సచ్చిదానందం వున్నదని అన్నాడు అసా
జ్ఞతమః భాత్మకం జగత్తు అన్నాడు ఒక్కటెకాని రెండోదియేమి లేదు అని అన్నాడు రెండో
దియేమిఅంటె శరీరం యేమీ లేదుఅని అన్నాడు శరీరంను గుర్తెరిగేది వున్నది అన్నాడు ఈ
శ్వరుడువున్నాడుఅని అన్నాడని అన్నాడు ప్రకృతులు రెండుఅన్నాడు ప్రకృతియేమీ లేదు
అన్నాడు పురుషుడు యేమీ లేదుఅని అన్నాడు ప్రకృతియేమీ లేదు పురుషుండె నేను అన్నా
డు దేహంఅబద్ధం దేహి నిబద్ధి అన్నాడు జ్ఞానం యేమి చెయ్యదు శరీరం యేమిచెయగమూజడం
అన్నాడు జ్ఞానసాన్నిధ్యముచాత శరీరం చేస్తుంది అన్నాడు గుర్తెరిగే జ్ఞానమునకు వికారం లే
దుఅన్నాడు శరీరానకు అన్ని వికారాలు వున్నవిఅన్నాడు జగత్తుకు గుర్తెరిగే బ్రహ్మము కారణ
మన్నాడు శరీరం కార్యం అన్నాడు కార్యకారణాలకు భేదం లేదుఅన్నాడు సువర్ణ అలంకా
రం యాలాగో ఆలాగే ఒక్కటె అన్నాడు ఆడదానివలన జగత్తు పుట్టినాది పురుషునికి స్త్రీ అనే
ప్రకృతికి సంబంధం లేదుఅన్నాడు బ్రహ్మము నేను అన్నాడు వారివారి కర్మాలచాత పుడుతా
రుఅన్నాడు కర్మాలకు కర్త లేదుఅన్నాడు భోక్త లేదుఅన్నాడు అనేవాడు తానె కర్మాల
కు కర్త తానె భోక్త తానె అనేమాటలు యేలాగు సర్వం ఆత్మేఅన్నాడు సర్వం బ్రహ్మస్వ
రూపమెఅన్నాడు జగత్తు లేదుఅన్నాడు సార్వకాలం ఒక్కటీ నేనుఅన్నాడు సర్వం అ
హంకారమె చేస్తుంది అన్నాడు వేదాలు తనకు తానె స్వతస్సిద్ధాలు అయి వున్నవిఅన్నాడు
నేనె నేను అని కొన్ని దిక్కులు అన్నాడు యీ సంసారం కలవంటిది అన్నాడు జాగ్రత్తకద్దు అం
న్నాడు సుషుప్తి అన్నాడు తుర్యాతీతం అన్నాడు యీ శరీరంలో నే కనుక్కోవలెనని అ
న్నాడు శరీరంలోపట లేదు బైటా లేదుఅన్నాడు చిదాకాశం అన్నాడు జడాకాశం అన్నా
డు గుర్తెరిగే క్షేత్రజ్ఞస్వరూపమనె ఆత్మవలెననే ఆకాశం పుట్టింది అన్నాడు ఆత్మనఆకాశః
సంభూతః అని శ్రుతి అన్నాడు ఆకాసస్యగుణః శబ్దో నిశ్శబ్దో బ్రహ్మ ఉచ్యతే అని వున్నది మా
ట్లాడేది సగుణం అనవా గుర్తెరిగే చైతన్యం బ్రహ్మకనక గుర్తెరిగె చైతన్యం మాట్లాడదు అన్నాడు
యేనవీవాచం వాక్యరోతి అని శ్రుతి అన్నాడు యెవగుర్తెరిగే చైతన్యం అనే జ్ఞానంచాతని
మాట్లాడుతాడు అని వున్నది గుర్తెరిగె నేను నిర్గుణం గుర్తెరుగబడే శరీరాది పదార్థాలు స
గుణం అన్నాడు నిర్గుణమె సగుణానికి కారణం అన్నాడు బ్రహ్మ జగత్కారణమైతె కర్మాలు
సగుణం యాలాగు అంటె అంతా నిర్గుణమె సగుణం లేదు లేదు అన్నాడు యివి అన్ని కల్పవా
క్యాలె యిప్పుడు యదార్థంగా వినుండి సంసారం అట్టై మూలం లేని యీ గుర్తెరిగే శరీరం

రోమిచేస్తే ఆదెసంసారం శరీరంలేకమునుపు కేవలంఅచలమైవున్నది యీశరీరంయేలాగువచ్చినంటె ఫలానిదానివలనవచ్చిందని అప్రమాణంలేదు యీశరీరానకు మొదలుయేమీలేదు మొదలువుంటెయిన్ని ప్రమాణమై అవును మూలంలేనియీగుర్తెరిగెశరీరంయెప్పుడుతో స్వప్నడువున్నది సార్వకాలం యీశరీరంవున్నదనియెరుగరు లేదుఅనియెరుగరు వ్యవహారం యెప్పుడు మొదలుచెడితెఅప్పుడెవున్నట్టువుంచుంది వ్యవహారంచాలించంగానెయేమీలేదు మళ్లా వ్యవహారంమొదలుపెడితెసిద్ధం సార్వకాలంశరీరాన్నివిడిచిలేదు పట్టుకొనిలేదు తనకుతానె అనుకొయ్యాలెతిరుగుచుంది తనకుస్వాధీనంలేదు వున్నట్టెవుంచుంది మాన్యూవుండంగానె యేమిలేదు గనకనమ్మరాదు నమ్మకమనముయేమిశాయగలము అంటె యీశరీరంమూలంలేనిదిగనుక తెగినగాలిపడగవలెవున్నది మొదలుకొనలేదు యీబట్టబైలువలెశాశ్వతమైందికాదు వుంటెవుండి యేమిలేదు యీశరీరం తనకుతానెతండ్రి అపేక్షలేక పెద్ద అయ్యా రేను మీదయెక్కి అనేకదండుతోటితనకుతానెవచ్చి తనకుతానెకొంతసేపువుంచి తనకుతానె యేమిలేదు యీలాగెవహోప్రకారం తప్పునతనవంటిస్త్రీనిజూచి తనకుతానెగుర్తెరిగి కూడితె కడుపులోనెశరీరాకారమైపుట్టెదికద్దు యీపుట్టుకకువొక్కవిధంమర్యాదాలేదు నానా ప్రకారాలు మూలంలేనిదిగనక వొక్కవిధంలేదు అనేకప్రకారాలు స్త్రీపురుషసంయోగంవల్లనేఅని మర్యాదాలేదు తనకుతానెవుంచాలి తనకుతానెయేమిలేదు కొనకుగిట్టించేదియేమీలేదు శాశ్వతమైంది వొక్కబట్టబైలె యీబట్టబైలులేదు విజాతియ్యామైనశరీరం ఆబట్టబైలుకులేదు యీశరీరమందువున్నభేదాలు ఆబట్టబైలుకులేవు శరీరంవక్కటేకాని దీనిలోపటవున్నపేర్లుఅనేకాలు జ్ఞానంఅనిఅజ్ఞానంఅని యింద్రియాలుఅని విషయాలుఅని గుణాలుఅని అంతఃకరణంఅని మనస్సుఅని బుద్ధిఅని చిత్తముఅని అహంకారముఅని వేదాలుఅని శాస్త్రాలుఅని యిన్నిఅనివాదు యీశరీరంలోస్వర్గనరకభేదాలుఅనంతాలువున్నవి తీసివేసినాకొద్దమెయిస్తావి వున్నవాటికి లెఖలేదు పోయినవాటికిలెఖలేదు బ్రాహ్మణక్షత్ర్యంకాను స్వజాతీయవిజాతీయస్వగతశూన్యమైంది యీబట్టబైలు యీబట్టబైలుయందునులేదు యీబట్టబైలువకశరీరంలేదుగనక స్వర్గభేదాలుచెన్నటికిలేవు యేమీలేనిబట్టబైలులో యేమీలేకవున్నారు సమస్తజనాలు యీశరీరంవున్నంతసేపూ కలలేకాని మరివొకటిలేదు అందరుస్వప్నావస్థవేతనేవున్నారు జాగ్రత్తఅయితే నేకల జాగ్రత లేకమునుపు యీశరీరం యేమీలేదు గనకవ్యవహారమెలేదు వ్యవహారానకుమూలం గుర్తెరిగేజ్ఞానమెకానిమరిపోటిలేదు గుర్తెరిగేజ్ఞానంపుట్టంగానె కలసిద్ధం యీకలలోనే అనేకచిత్రవిచిత్రాలు పుడుతాని. వాటినెయేమీలేదు యెంతవారికలకలంవున్నారు కప

రాకపోనూవు మూలంలేనిగుర్తెరిగేశరీరంయేమీలేదు గనక మొదలుకొనలేని పుట్టడాలు తనకుతానె స్వతస్సిద్ధమై చెలించక వున్నది సాక్షాకాలం శరీరంలేక నేవున్నది గనక వాక్కుకైనా నా వికారంలేదు శరీరంలేకవున్నదే క్రియాశూన్యం క్రియాశూన్యంగనక నె పుణ్యకర్మాలం లేవు పాపకర్మాలులేవు శరీరంలేని యీపుట్టడాలు చెయ్యా చెయ్యను చేయించా చేయించదు సాక్షాకాలంచక్కితీరె కోటిమాట్లకు శరీరంలేనిగురుసాంప్రదాయంకావలె భ్రాంతిలేకపోనలె భ్రాంతికిమూలం మూలంలేని యీగుర్తెరిగేశరీరమేకాని మరిహోటిభ్రాంతికిమూలం లేదు సాక్షాకాలంశరీరంలేని పుట్టడాలుకు-కైనా భ్రాంతివున్నదనియమనంటివాడు అనడు మూలంలేని యీగుర్తెరిగేశరీరానకు భ్రాంతిలేనుఅంటె యమనంటిఅనవేతును ఏవేకుడుకూడా వొప్పదు లేనిదానికివున్నపనశక్యంకాదు వున్నదానికి లేదనశక్యంకాదు పుట్టనిచానదిమొదలుకొనాలేనిది గాకడాపోలేనిది సాక్షాకాలం చెలించకవాక్కుతీరుగా తనకుతానె స్వతస్సిద్ధమైవున్నది సకలదేశాలయందు సమస్తమైనవస్తువులయందు ప్రవేశించక లెక్కపోక యేదివున్నదో ఆదెశాశ్వితమైంది అనినమ్మి కారణంలేక కార్యాలులేక తనకుతానె వచ్చి తనకుతానెవుండి తనకుతానె యేమిలేదు యిమనంటిమూలంలేనియీగుర్తెరిగేశరీరం నేనుఅని భ్రమచేతవున్నారుగనక పుట్టనిచావనిది వృద్ధిపొందనిది చిక్కపడనిది వున్నప్పటికైనా మూలంలేని యీగుర్తెరిగేశరీరము నేమాయాజ్ఞానంవుండగా యంతవారికి తనకుతానె తీశివేసుకొనేటందుకు శక్యంకాదుగనక జ్ఞానమనేభ్రాంతిచేత యిచ్ఛాపిస్తారంవుంచుందికొంతెకర్మాలుఆచరిస్తువుంచారు యింతేకాని శరీరంలేనిగురుసాంప్రదాయంవున్నది అనివారుగాక అజ్ఞానమనేఅడవిలో పులినిదొరికించుకొన్నట్టు దొరికించుకొని గుర్తెరిగేసచ్చిదానందం నేనుఅని అనుకుంచు ముకపటికంకొ రాగద్వేషాలుఅధికమై అడివిపట్టి శరీరమనేగ్రామాలో పెద్దపులివలె గుర్తెరిగెచైతన్యం నేనుఅని లెస్సగుర్తెరిగి ఆవులురాంగానె ఆవులని గుర్తెరిగి కదలక మెదలక గుండుకిందనలికి తప్పవచనువునుదొరికించుకొని ఫలహారంచేస్తున్నట్టు యీశరీరంలోగుర్తెరిగేచైతన్యం నేనుఅని నిశ్చయంగలవారు ప్రజలకేకపడుచువుంచారు చైతన్యం చెయ్యాదు చేయించదు అనుకుంచు సర్వంగుర్తెరిగి తర్వాతచేస్తువుంచాడు మధ్యామధ్యనాకు కర్తృత్వంలేదుఅనిఅనుకొంచూ శంకరాచార్యులువారిసిద్ధాంతం దొడ్డది దొడ్డది అనుకుంచూనరకంఅనేశరీరంలో గుర్తెరిగచైతన్యం నేనుఅనుకొని నమ్ముకొని పుట్టలోపామువలె హోవెళ్ల పెట్టిలోపామువలె హోవెళ్ళభుస్సుభుస్సుమనుకొంచుకాలంగడిపేవారు యెవ్వరైనా వక పెద్దలుయేమీలేదు సర్వంవుపాధికర్మం నేనుఆసంగ్గంటి కర్మలుమిథ్య లేనెలేవు అవిద్యాకార్యాలు విహితమైనకర్మాలుబిడువరాదు మనకుకావలె లోకసంగ్రహ

ఉగ్ధం కాకలవున్న సరె లేకున్న సరె చెయ్యకపోతేనలుగురునెత్తికొడుతారు అసంఖ్యాకు లొందరు మూత్రంపనికిరాదుఅనిఅంటారు కాశికిపోయినమాత్ర మెయెక్కువ గోదావరికిపోయినా మాత్ర మెయెక్కువ కృష్ణకు పోయినామాత్ర మెయెక్కువ రామేశ్వరంపోయిన వారికి మాత్ర మేయెక్కువ గోవులదియెంతో దొడ్డపుట్టుక గోవులనుమించినపవిత్రవస్తువలేదు గోమూత్రంయెంతదొడ్డది వేదాలకంటె గుర్తెరిగే చైతన్యముకంటెదొడ్డది యీగుర్తెరిగేది గోమూత్రంతాగితేకాని పవిత్రంకాదు బ్రాహ్మణుడుగోవుకంటెతక్కువ వీడెమోయి ద్విపాదపశువు యంతగుర్తెరిగేచైతన్యంఅనుకున్నా గోమూత్రంపలెపనికివస్తుందె ఛీగోమూత్రంయెక్కడ బ్రాహ్మణుడుయెక్కడ మూత్ర మెకాని పురీషంపనికిరాదు పంచగవ్యంకంటె పవిత్రం యేదిలేదు గోవులపురీషం పనికివస్తుంది తిన్నదళ్ళా అన్న మే వెళ్ళినదళ్ళా పురీష మేకాని మనిషిది క్రిష్టది కావులది వలకాది యడ్లవి దున్నపోతులది మేకలది గొలకాది పనికివస్తుంది గోవులది శ్రేష్టం అని శాస్త్రం చేసి తినిపించింది మూత్రపానం చేయించింది శాయరానివి యన్ని వున్నావో అన్ని శాస్త్రాలచాత మూలంలేని యీగుర్తెరిగె శరీరమె చేసింది పుట్టని చావని యీబట్టబయలు యేమిచెప్పలేదు యేమిచెయ్యాదు సాక్ష్యకాలం వక్కతీరె మూలంలేని యీగుర్తెరిగె శరీరం తోచకయునుపు కేవలం బట్టబైలె వున్నది ఆబట్టబైలు ప్రవేశించను వెళ్ళిపోదు యీబట్టబైలులోను అనేక శరీరాలుస్తావి తనకుతానె వుంచావి తనకుతానె యేమిలేదు పుట్టని చావని బట్టబైలుకు జ్ఞానంలేదుగనుక కర్మలు పుట్టనే పుట్టవు జ్ఞానకర్మలు శరీర జన్యాలు క్షేత్రానకు క్షేత్రజ్ఞస్వరూపానకు భేదంలేదు గనుక కార్యకారణాలకు భేదంలేనేలేదు వచ్చినశరీరాలు జ్ఞానంతోకూడ వచ్చినవి గనక జ్ఞానంతోకూడ యేమిలేదు జ్ఞానకర్మలు లేవు యీబట్టబైలుకు రాకడాలేదు పోకడాలేదు సాక్ష్యకాలం నక్కతీరె గనక యీబట్టబైలే క్రియాశూన్యమయినది యీబట్టబయిలె పుట్టని చావనిది యీబట్టబయిలుకు శరీరం వున్నదని తోచాతోచదు శరీరంలేదు అని తోచాతోచదు చేసేవారికి అన్ని తోస్తావి శరీరం సనుఅనిచేసే వారికి తోస్తావి మూలంలేని యీగుర్తెరిగె శరీరం యేమిలేదు అని యీలాగుఅంటె ఆలాగుచేసేవారికి అన్ని తోస్తవియథార్థంగ కలలో వచ్చిన యేనుగు మేలుకుంటెయేలాగు యేమిలేదు ఆలాగె యీమూలంలేని గుర్తెరిగె శరీరం యేమిలేకవున్నవారికి తోచేటందుకు మూలంయేమిలేదు వారిది వారికె తెలియవలెగాని యితరులకు శక్యంకాదు వారితోకూడావుండి చూడవలె వారిజాడకనుక్కోవలెగాని లేకుంటె తెలియదు యిది మహారహస్యం. యీలాగువున్న కారికె యిచ్ఛకు మూలంలేదు యెనిర్ణయంచేకొటందకు

మూలం యేమిలేదు వుంన్నది వుంనట్లువుండే యిషువంటివారె భ్రాంతికి మూలంలేని వారు వుపాధినుంచి అన్నితోచివుండే యీశరీరోపాధినుంచి అన్నిపాయ మూలంలేని యీగుతేరిగె శరీరం తోచినప్పటినుంచె భ్రాంతిపుట్టింది మూలంలేని యీగుతేరిగె శరీరం కలలోవచ్చిన మనుష్యులు మేలుకుంటె యేమియేలాగులేదో ఆలాగె శరీరానకుమూలం యేమిలేకు వున్నప్పుడు తనసత్తావి తనకుగాని పుట్టని వానిని బట్టబయిలు యీశరీరాన్ని పుట్టించిందికాదు విడువ విడువదు యీశరీరం తనకు తానె మధ్యవచ్చి మధ్యపోయ్యెని యీబట్టబయిలు శాశ్వతమయింది మొదలు కొనలేదు రాకడాలేదు పోకడాలేదు పుట్టుకాలేదు చావులేదు రొయకాలేదు కర్మాలులేవు వొక్కటయినా వికారంలేదు యిచ్చయెంన్నటికి లేదు శరీరం లేనగనక చలించనే చలించదు యీకలలో శరీరం తోచంగానె వెంటనే క్రియాసిద్ధం మాటలచేతా కుదరదు సాధనలచేత కుదరదు యిషుయీలాగు అంటె కలలో కొంన్ని కోట్ల ప్రజ వచ్చినవుంన్నా అనేక చిత్రవిచిత్రాలు చేసినా అనెక పుణ్యాలుచేసినా అనేక మహాపాతకాలు చేసిన యెంత భాగ్యవంతులు అయినా దరిద్రులు అయినా యెంన్ని యేనుగులు వుంన్న యెందరు కొమాళ్ళవుంన్న అనేకగోవులు వున్న అనేక మొహరీలు మూలను రాసులువుంన యెంతచదువుకన్నవాడుఅయిన కొత్తగా శాస్త్రాలుచేసెవాడు అయిన వెంటనే మేలుకుంటె యేమిలేదు అని తనకుతానేయసాధన చెయ్యాందె యేలాగు దృఢం వుంన్నదో ఆలాగె మూలంలేని యీగుతేరిగెశరీరం కొంచమయినలేదు సాధనచెయ్యాందె దృఢం వుండేన వాడెపుట్టని చావని బట్టబయిలు వానికి వక్కటయిన వుపద్రవంలేదు సార్వకాలం వక్కతీరె యెన్నికోట్లశరీరాలువుంన యీలాగె నోటఅనెటందుకు శరీరం ఈషత్తులెదు గనక నోరు యీలాగవుండి యిద్రభారతికి మూలంలెని రాజమార్గం సార్వకాలం వక్కతీరె అపయితె యిషువంటి వారుకదలరా మెదలరా భోంచెయ్యరా యేలాగు వుంచారు కలవచ్చిన మనుష్యులు మేలుకుంటె యేలాగువెంచ్చారు యేమీ యీషత్తులెదు యేమీ సర్వశూన్యం అరచేతిలో బట్టబయిలు వుంనట్టు వుంన్నది ప్రజలు లెనేలెరు గనక వ్యవహారమెలెదు యేత్తు అశరీరాలుయేలాగుయేమిలెదో ఆలాగె యీమూలంలేని గుతేరిగె శరీరం యేమిలెకుండ విచారించు విచారిస్తె అది ఇది సమమె నోటప్రసంగాలు మొదలుపెడితె బడిచదువు చదువుకో శాస్త్రాలు చదువుకో అనేక యజ్ఞానలు చెయ్యి చేయించు మహాపెద్దలు అనిపించుకో కుక్కలవలె మొరుగు గాడిదెవలె కుయ్యి పందివలె చూచిందల్ల యెగబడి తిను ఆవులవచ్చెతాగు పేడతిను కాశీరామేశ్వరంపో తీర్థాలు చేస్తూవుండు కొనకు కుక్కకు యేమిగలో నీకు అంతేయా

భ్రాంతిలేని రాజమార్గం సాధనలచేత సాధ్యంకానిది విచారించాత అతిసులభం అయింది మొద్దుగాపిద కోడుకులకు రెండుమొద్దులు ముందర పెడితే రంజుకుం చూపుంచ్చారు మొద్దులకు మొద్దులెగతి మహాఆస్తికులకు అతిసూక్ష్మ ప్రజ్ఞావంతులకు దృష్టాంతం యీలాగు వున్నదో ఆలాగు తాత్పర్యం చేసుకో మహాగృహ్యం మహారహస్యం అత్యుత్కృష్టమయిన గుహ్యమని యీస్వరితో ప్రపంచముచ్చట చేడక పారమార్థపు ముచ్చటఆడక మహాయుక్తి చెప్పవ కాలంగడిపినవాడు భ్రాంతిలేనివాడు యిది అద్వైతంసలె లెదులెదు అని యడుగ బతి చేసె మార్గంకాదు గుతెలిరిగె జ్ఞానం నేనుఅని కర్మాలు లెనెలెవుఅని యగుగబడి చేసు రాక్షసకృత్యంకాదు తత్వము దొడ్డదె అని యిదవని అయికోది గుతెలిరిగె క్షేత్రజ్ఞ స్వరూపమనె విద్యాస్వరూపమనె అవిద్యాస్వరూపమనెను అనిచేసెది అవిద్యలని యగబడి చేసినట్టుకాదు యిది అయిదోది యషువంటిదో అషువంటిదాన్ని కనుక్కొని సాంతి చేతవున్నవాడె కృతకృత్యుడు శ్రద్ధామార్గం కావలసినదానికి గురుకులవాసం చెప్పినట్టే దృష్టాంతంచాత సూచనచేస్తె దార్ష్టాంతికాన్ని వుండజూచుకొని శాంతిచేత వుండవె స్వప్నట్లూ పడితెసరి కలల్లోవచ్చిన శరీరాలు చూస్తూవుండంగానె యీలాగో ఆలాగ మూల్యలెని యీగుతెలిరిగ శరీరాన్ని తాత్పర్యం చేసుకోవలెను అషుతరువాత తాత్పర్యానకు కాలంవండమ పద్లుదంచినట్లు దంత్తామంటె మెద్గదు సాధ్యంకాదు అగ్నిహోత్రాలంటె మంథినచేత మథించినట్టుకాదు కాశీనుంచి కావడి మోసుకొని రామేశ్వరం పోయినట్టు కాదు అప్పుచేసి అన్నం దానంచేసినట్టుకాదు వున్నది వున్నట్టుపడె యుక్తి కనుక్కొని సార్వకాలం శరీరం లెనివారికి జన్మభ్రాంతిలెని మార్గడిం శాస్త్రాలు చదువుకున్నవారు దున్నిన యెదవంటివారు వేదం చదువుకొన్నవారినోరు దంచ్చిన రోలుమెసెగినట్టు మెసెగె మాత్రమెకాని దృష్టాంతం చెప్పినదార్ష్టాంతికంభ్రాంవడమాచుకొనె సామర్థ్యాం కుదరదు యీశరీరం యెన్ని చదువుకున్న చదువుకోనిదినొకడు కుక్కలవలె కూసేది నక్కలవలె పదిరెడి యింతెకాని కలలోయున్న చదువులుచదువుకొన్న మేలుకుంటె యే చదువులేదు ఆలాగె గురుసూచనచెయ్యంగానె దృష్టాంతం తనకుతానె యేమిలేదు అని ప్రథంఅయినట్టు అయిదృఢంయేమీలెకపోయినా యిప్పటిశరీరంలెని యీబట్టబయలు చెతించక తనకుతానెస్వతస్సిద్ధమై వుంచుంది యీబయలెకదాఅని చూస్తువుండెనా యిప్పటికోతిచాపల్లులుకప్పవు ముఃపటికలెనే జీవాఖ్యాత్ముకోపాధిఅనె దోషస్వరూపంఅయివుండాడు జీవఃసర్వమలంజ్ఞాత్వా జ్ఞానదృష్ట్యేతిమహ్యతి క్షేత్రజ్ఞాఖ్యజీవోపాధిని పుట్టనివావనిఅచలముయుగతనను అవివేకంచేతకట్టుకొని నేనుయెరుగుదునుఅని కర్మాలు

స్తాడు సంయోగ్యాష్యం చవివేకిన జానామీతి ప్రవర్త్తగె క్షేత్రజ్ఞాఖ్యా జీవోపాధివిలయెు సతి కేవలో భవతి అదితత్వాతీతం జగత్తుతత్వస్వరూపమె తత్వాతీతంఘహాగుహ్యాం పరమరహస్యం అందుకే ద్వైతాద్వైత రహిత పరమతత్వం అనే సౌజ్ఞతత్వాతీతం యిరువై అయినోది అదేశరీరంలేనిది అదే పుట్టనిచావనిది అదేమొదలుకొనలేనిది అదేరాకడపోకడలేనిది తనకుతానె స్వతస్సిద్ధమై చలించకవున్నది సార్వకాలం యేకప్రకారమె శరీరం లేనిదిగనుకనె సకల దేశాలయందు జ్ఞానకర్మాలయందు భ్రాంతిలేక వ్యక్తీరుగా వున్నది అదిసార్వకాలాలయందు మోక్షభ్రాంతి బంధభ్రాంతిలేకపోకపైనా వికారంలేక ప్రవేశించక వెళ్లిపోక పెద్దఘుట్టుకదలక వున్నట్టు సర్వత్రాదట్టగా యెడతెగక వున్నది అందరికి అదికావలెనని అపేక్షకద్దు దానికి యెవ్వరిమీద అపేక్షలేదు అందరునాయందె వుండి నన్ను కనుక్కోలేరు అన్నిసాధనలచాత కట్టుపడి జ్ఞానభ్రాంతి చాతకట్టుపడి కట్టుపడి కర్మాలు తరంగాలువలె పుట్టినాకొద్ది తీసివేసుకుంచూ దేహాభిమానంచాత గురువు అనేమాట మాత్రమైనా తలువక సమస్తదేశాలయందు శరీరంలేకవున్న గురురూపాన్ని ఛీఅని ఛీఅని అపేక్షచేశి చచ్చినగురువుల పేర్లుచెప్పుకొని లెస్సనందుకొని నాగురువు సమస్తమయిన దేశాలయందుపిపీలకాది బ్రహ్మపర్యంతం సకలదేశాలలోవుండి సమస్తం భోంచేస్తాడు అగ్నిహోత్రంవంటివారు సమస్తం తించాడు సకలమయినవి తాగుచాడు వారికి పాలువక్కటే సురావక్కటె వారు సకల శరీరాలలో వున్నాడు వారుగుర్తెరిగె చైతన్య స్వరూపులు యిన్నితిప్పలు పరబ్రహ్మకే గుర్తెరిగెచైతన్య పరబ్రహ్మ గనక గుర్తెరుగకపోక్కపైనాతినమువక్కపైనాతాగడు సర్వంగుర్తెరిగె చైతన్యమెయిషువంటిగురువుమాగురువుమాగురువుఅని వేషధార్లు చెప్పుకుంచారుమాగురువుమహాదొడ్డవాడురామోపాసకుడువారి ఆచారం సార్వకాలం మడితోనె వుండేది సార్వకాలం దంచెవాండ్లు నాకలుబుక్కుచున్నట్లు సార్వకాలం నోరువూరికేవుండదు యేదైనా ఒకపారాయణ చేస్తుండేది సార్వకాలందేవునిమీదచింతె దీపారాధనయేలాగుగడిచిభత్యబోజ్యాలుయెలాగుజరిగిఅనిచింత్తసంసారం నెత్తికొట్టినారు దేవతాశేషం తుధాశాంతి అవుతెసరి యేమయిన భక్తిదొడ్డది జ్ఞానంవున్నది అన్నా నేనేజ్ఞానం లేదులేదుఅన్నా నేనేజ్ఞానం స్వభావికమె భక్తిదొడ్డది వైరాగ్యానెత్తికొట్టివారు స్వామికి పుష్పనం నడిచితెసరి యిషువంటి వేషధార్లజోలియేమియీకలలోనె అనేక వింత్తలుచోచిపాయె యధార్థఃంగ భ్రాంతిలేని మార్గఃం సూచన చెయ్యండి చేస్తావినుయీకలలోవక్కమనిషివచ్చె నచ్చికొంతశేపుండె వెంటనేచూస్తువుండంగానె యేమీలేదు యిదెనీకుప్రత్యక్షమా అనుమానమా ప్రత్యక్షమేకాని కలలో వచ్చినవి అ

యోనిసంభవాలు యిప్పుడు యోనిసంభవాలు యేలాగుఅయ కలలోనె స్త్రీపురుష సంయోగములేదా పెద్దవారుకారా పడుగులుకావా వివాహాలుకావా మళ్లాకొడుకులు బిడ్డలు పుట్టరా దొరతనముచెయ్యరా భిక్షంయెత్తరా దానికిమూలం యేమీలేదు దీనికి మూలంయేమిలేదు నీకు యేమయినా యెక్కువ తక్కువతోచెనా చెప్పు భ్రాంతి మేలుకున్నదాకా తప్పదు వున్నంతశేపు యీకలనిబద్ధివలె వుంచుమంది వెంటనే గుర్తెరుగుచుండంగానె యేమిలేదు అదివున్నప్పుడుగురువు ఆలాగె గర్భిణిఅయింది నీవె గుర్తెరుగుగువు కొనకు చస్తె యేమిలేదని నీవెగుర్తెరుగుదువు కలకు దీనికియెక్కువ తక్కువేమి యేమీయెక్కువ తక్కువలేదు సరేకదా నీకు నొక్కభ్రాంతి వున్నది అదిపోకడ పెట్టుకుంటివె నీకంటె అధికులులేరు అదియెటువంటిది సూచనచెయ్యండి చెస్తాగాని యెక్కువప్రసంగాలు చెయ్యవుగదా యింతనీకుభయంయేమి ప్రసంగం పుట్టకుండా సూచనచెయ్యండి నేనుచెయ్యంగానె యేమి నీవుకనుక్కొనలె వున్నట్టుచెప్పితే యటువంటి మొద్దుకూ వినంగానె తనకుతానె తోస్తుంది నీమాటసరేకాని యీకలలోవచ్చిన శరీరాలు మనకు యిప్పుడు కానుపించేశరీరాలు సమానమా యెక్కువ తక్కువా యేమీయెక్కువ తక్కువలేదు ఇదిహోనూటిదే యిది అందరికి యెరుకేకదా యెరుకే.

పరిశ్నలు.

అప్పైతె నీవు యేమి నేనా నేను యీమూలంలేని గుర్తెరిగెశరీరం కలలోవచ్చిన శరీరాలకు మూలంయేమీలేదు యెవ్వరిసత్తాచేత వున్నది కలలోవచ్చిన శరీరాలు యెవ్వరిసత్తాచేత వున్నవి వాటికవ్వే వీటికిసత్తా యెవ్వరికిలేదు వాటివలె వీటికి యెవ్వరి సత్తాలేదు వీటికియివ్వే యీశరీరాలు. నమ్మమనేవారు యెవ్వరూలేరు పొమ్మనేవారులేరు వుండుమనేవారులేరు విచారించనిమూఢులు వీటికిమూలం వున్నదని భ్రాంతిచేత వున్నారు విచారిస్తే అందరికి మూలంలేదని యెరుకే అప్పైతే శరీరం కలలో వచ్చిన శరీరాలవంటిదే కానుపించె శరీరం వంటిదే యలాగయినా ఒక్కటే కలలోవచ్చిన శరీరం వంటిది అయినా ఏమీలేదు మనకు కానుపించె శరీరాల వంటిది అయినాయేమీలేదు అప్పైతె నీకుశరీరం వున్నట్టా లేనట్టా నాకా కలలోవచ్చినశరీరం మేలుకుంటె వున్నట్టా లేనట్టా మేలుకుంటేయేమీలేదు కొంచమయినాలేదా యేమీలేదు యీశరీరంయేమీలేదు యిప్పుడు చస్తెనా ఫీ యెప్పుడు విచారిస్తె అప్పుడు గురుకటాక్షంచేత యేమీలేదు నిబద్ధే నిబద్ధే యిందుకు అనుమానమేమి కొందరుచస్తె యేమీలేదంచారు అలాగయితే గురువుయెందుక్కు విచారణకు ఫలమేమి చచ్చిన తరువాత భ్రాంతిరహితమెవరికి ఫీ అదిమాటగాదు చచ్చెని

యేమి మొదలుయేమీలేదు కొనకు యేమీలేదు యీలాగు అందరికి సమానమే గురు
మూలంగా విచారించినవారికి యెప్పుడువిచారిస్తే అప్పుడు:మూలంలేనియీాగుర్తెరిగే శరీరము
యేమీలేదు యీలాగు సరే సరే యిందుకు అనుమానంలేదు గురుస్వామినాకు రెండబ
ద్ధాలుతోస్తావి యేవేవి సుషుప్తి అనేమాట మరణం అనేమాట అదియేలాగు మూలంలేని
యీాగుర్తెరిగేశరీరము యేమీలేకుంటే యేమోసరే అదిజాడే సుషుప్తి మరణము అనిమంది
కల్పించినారు యింతేకాని వున్నది వక్కటే మూలంలేని యీాగుర్తెగెరరీరము వున్నంతసే
పు కలే గురుమూలంగా కలలోవచ్చిన శరీరాలు ఎరుకతోటి వుండగానే యేమిలేదు అని
తనకుతానుయేలాగు దృఢమో అలాగేగురుమూలంగా మూలంలేని యీాగు ర్తెరిగే శరీరము
యేమీలేదు అనితాత్పర్యమాయినా అదేమేలుకొనుట యింతేకాని వక్కటయినా అవ
స్తలేదు స్వప్నావస్త గురువు మేలుకొలిపితే అదేజాగ్రిత యింతేకాని నాలుగు అవస్తలు
లేవు యీాశరీరం వక్కటే నాలుగు శరీరాలు అబద్ధం మూలంలేని యీాగుర్తెరిగే శరీర
ము,స్వప్నావస్త గురుకటాక్షంచేత మేలుకొంటే అప్పుడే జాగ్రత యింతేకాని యెక్కు
వముచ్చట్లు యేమీలేవు స్వామీ నాకుచాలు మీరుకష్టపడితిరి శిష్యుడు మొద్దుయే
మో అని మహాభయపడితిరి యిటువంటి ముచ్చట యెవ్వరికి దృఢంకాక పొయ్యేని అని
మీరుభయంవిడువండి యెంతమొద్దులయిన అనాయాసంగా తనకుతానె దృఢంఅగుచుండి
యేమయినా ఆయాసమున్నదే అతిసులభం యిటువంటి సులభం యెన్నడు వున్నదని వి
నలేదు మహాకఠినం వున్నదని విన్నా అనేక సాధనలు విన్నా కొన్ని నేనుచేసినా యిప్పు
డు విచారించకుంటే గట్టుకు మోసిన కట్టెలవలెనుండె వక్కసాధన అక్కరకు రాకపో
యె సముద్రం కాళ్లచేత నడచిపోయినట్లుఆయె శబాసు గురువుఅంటే యీలాగువుండవ
ద్దా శబాసు అయ్యాసత్యము యెవ్వరూనమ్మరు అబద్ధాలు మహానిబద్ధిఅనిపిస్తుంది వారు
యెంతవారు అనిపిస్తుంది వున్నది వున్నట్టే సాధనలేకుండా అనాయాసంగాచెప్ప నూచ
నచేసినవారికి ఏమయినా యిత్తామంటె ఔ వారికియేమిగావలె మనకు ఏమిగావలె మనకు
ఏమివున్నది ఎక్కడికక్కడనే అనిపిస్తుంది యెన్నడయినా స్వయంపాకమయినా యి
త్తామంటే అనుకూలపడదు అబద్ధాలుచెప్పిన వారిధర్మంమంచిది గనక మనకు బుద్ధిపుట్టింది
వారికి ప్రాప్తివున్నది బహువిద్యా ఖ్యాత్నై అన్నమాట యథార్థంవలెనున్నది అదియేమో
కాని అధికులకు ప్రయత్నంచేసినా వారికి ముట్టదుయిదియేమోకాని వారికే ప్రాప్తి లేదో
మనకేభాగ్యంలేదో అన్నా యీావింత తెలియదుస్వామీ నాకుచాలు నాకుచాలు యింకా
యేమయినా అనుగమనే యిచ్చేలేదు నేను ఏమిఅడుగుదు శ్రవణంచేసేటందుకు మూలం

యేమీ లేదు మననం చేసేటందుకు మూలం యేమిలేదు ధ్యానం చేసేటందకు శరీరం కొంచమయినా శరీరం లేకుండా చేశే యేది చేశేటందుకు మూలంయేమీ లేదు వున్నది వున్నట్టే వుండి సకల నిర్ణయాలు చేసే శరీరం కొంచమయినా లేకపాయె వున్న బట్టబయలుకు ఎరుక లేదు కర్మలు లేవు అనివున్నప్పుడు అందరికి యెరుకే శరీరం లేనిదేవుండే గనక యేమీ నిర్ణయం చేశేటందుకు మూలంయేమీ లేదు వున్నట్టు తెలిస్తే చచ్చినట్టుపడివుంశవలె అనే మాట కొంచం సూటివలెనున్నది చస్తేశరీరం యేలాగు యేమీ లేదో అలాగే గురుమూలంగా విచారిస్తే కలలో వచ్చిన యేనుగ మేలుకుంటె యేలాగు యేమీ లేదో అలాగే మూలంలేని యీగు తెరిగే శరీరం యేమీ లేదు మళ్లా యేమిఅనేటందుకు కలలో యేనుగ కొంచెమయినా యేమిలేదు గనుక అలాగే యీశరీరం యేమీ లేదు అనిసూచన చెయ్యంగానే యెప్పటి పరిపూర్ణమనే బట్టబయలువుండె తనకు అశక్యం యితరులకుయేమీ జాడా వచ్చి యీలాగు గురుస్వామి మహత్తువున్నది యిషవంటి గురుసాంప్రదాయంయే భాష్యం చేత జాడవస్తుంది చదివి చదివి చచ్చేదేకాని యేచదువుచేత యీలాగు వ్యవహారంశూన్యమయ్యేటట్టు పడదు అందుకు అందరికి శరీరమనే బ్రహ్మరాక్షశిపట్టి విభూతికొందరికి పూస్తుంది తిరుమణికొందరికి పూస్తుంది కొందరికి భాగోతమనే గొడ్డలి పెడుతుంది కొందరికి నిలువునిండా ముద్దర్లు పెడుతుంది కొందరికి యేమీలేక వుత్తనొసట వుంచుతుంది కొందరికి కుకుమ కొందరికి విభూతి కొందరిని బోడవాండ్ల కొందరిని బ్రహ్మచార్ల కొందరిని సన్యాసులచేశి కొందరిని హితాజ్ఞులచేసి కొందరిని వుపాసకుల కొందరిని లింగధారులజేసి అందరిని మూలంలేని యీగుర్తెరిగే శరీరమనే పరబ్రహ్మ యిన్నితిప్పలు పెడుచూంచి గుర్తెరిగే చైతన్యమునకు వక్కటయినా వికారంలేదని అనుకుంటూ యిన్నిగుర్తెరిగే చేష్టలు చేసుకుంచూ యిదే బ్రహ్మమనే రాక్షసిని విడిపించేవాడు యెవడయినా వున్నాడో లేడో దేహమనే చెట్టుకు శంకరాచార్యులు అనేసన్యాసి గుర్తెరిగే జ్ఞానమనే చైతన్యాన్ని కట్టివేశినాడు వేశిన మాత్రమేగాని వుంటే వుంచుది లేకుంటే మూలంలేని యీగుర్తెరిగేశరీరము యేమీ లేదు కలలో వచ్చిన శరీరము మేలుకుంటే యేలాగుయేమీ లేదో అలాగే మూలంలేని యీగుర్తెరిగేశరీరము యేమీ లేదు నామరూపం లేనిది తనకు తానె స్వతస్సిద్ధమై చెలించక సర్వకాలం వక్కటీరుగా వున్నది స్వాములవారి అద్వైతం స్వాములవారితోటేపోయినది వున్నది ద్వైతాద్వైతరహిత పరమతత్వం వున్నది యిదే మహాఅద్వైతం దశముఖుడువేరే శతముఖుడువేరే అన్నట్టు యెక్కడనంటే అక్కడనల్లా బట్టబయలేయున్నది. మూలంలేని యీగుతెరిగేశరీరము యేమీ లేకుంటే యేలాగువు

న్నదో అలాగేవున్నది కాకపోతినని చింతవుండినా శరీరం వుండనేవున్నది కావలెనని యి చ్ఛవుండినా శరీరం వుండగేవున్నది అయితినని నిశ్చయంవుండినా మరిగిట్టిగావున్నది మూలంలేని యీగుర్తురిగేశరీరము యేమీ లేకపొయ్యేది స్వభావము యిషుమంటి చంచల మయిన శరీరాన్ని సత్యమని నమ్మి మూలంలేనియీగుర్తురిగే శరీరమే నేనుఅని బ్రహ్మానుభ వముచేత సకల అనుభవాలు చేస్తూ అనుభవలే వేదాంతమని ప్రసిద్ధిచెప్పు కుంచూ అచలం యొక్క జాడయెరుగక అచలమందేవుండి అచలంలోనె సంచారముచేసుకుంచూ అచలం మాకు యెన్నటికయినా జాడదొరికేనాఅని అనుకుంచూ సుఖదుఃఖము సర్వకాలం అనుభ వించుకుంచూ వేదాంత కాలక్షేపంచేత అనేకమంది క్లేశపడుచూ వున్నారు శరీరంలేని గురుసాంప్రదాయం కనుక్కొని సుఖదుఃఖరహితులము కానలేనని యెవరికి యిచ్ఛలేదు శీ ఘ్రంగా యేలాగుభ్రాంతిలేకపోయ్యేనని ప్రయత్నంచాయక సాధనులచేత క్లేశపడుచూ వున్నారు అత్యంత గురుసేవచేత అత్యంత గురుసాంప్రదాయం గలవారినిచూచి విద్వాంసు లయొక్క శిష్యసాంప్రదాయం చూచి యేశిద్ధాంతం చొప్పున తగలక మహాద్వైతసాంప్ర దాయం భేదాభేదరహితమయిన గురుసాంప్రదాయంచూచి వారిసహవాసం దీర్ఘకాలంచే శి కనుక్కొనిన భ్రాంతిలేనివాడు అయి సర్వకాలం యేకప్రకారంగా యేలాగువున్నా డో అలాగేవుంటాడు మూలంలేని యీగుర్తురిగేశరీరముచేత సాధకులంటే యిషుమం టివి అనేకకోట్ల శరీరాలు సాధనులుచేసినా పరిపూర్ణందొరకక కొనకు కొన్నాళ్లు నే ను గుర్తురిగే జ్ఞానమనే బ్రహ్మము నేననుకొని సకలసుఖదుఃఖములు సకలభ్రాంతులు వ దలక భంగపడి కొనకుయేమీలేక పోయినారు యిషుమంటి దగాపనులు మామార్గంలో లే వు మీరులెస్ససమాధానంగా చూచివిచారించుకొని పుట్టనిచావనిది యీబట్టబయలు అని మేముఅన్నాము యీబట్టబయలుకే మొదలు కొనలేదు అన్నాము యీబట్టబయలే అచ లమన్నాము యీబట్టబయలుకు యెరుకలేదు గనుక కర్మలు పుట్టనేపుట్టవు అన్నాము యీబట్టబయలుకు శరీరంలేదుగనుక సార్వకాలం భోంచయ్యదు అన్నాము యీబట్టబ యలుకు శరీరంలేదుగనుక క్రియాశూన్యమయింది అన్నాము యీబట్టబయలు తనకుతా నే స్వతస్సిద్ధమై సార్వకాలం వక్కతీరుగా సకలదేశాలయందు వున్నది అన్నాము యీ బట్టబయలే సార్వకాలాలయందు వక్కతీరుగా వక్కటయినా వికారంలేక వున్నది అ న్నాము సార్వకాలాలుఅంటే యీశరీరంరాకమునుపు యీబట్టబయలేవున్నది మూలంలేని యీగుర్తురిగేశరీరము వుండగానూవున్నది మూలంలేనియీగుర్తురిగేశరీరం యేమీలేక

పోయినా యీబట్టబయలు పక్కాతీరుగా చలించక సర్వకాలంపక్కాతీరుగా వున్నదియీ
బట్టబయలుగాక మరివకటివున్నదని యీబట్టబయలుయెరుగదు యీబట్టబయలును జ్ఞాన
చక్షుషుచేత వుండజూచినవాడు భ్రాంతిరహితుడు అవుచాడు యీబట్టబయలుకు బదులు
మరియొక బట్టబయలు లేదు అని అంగరికి నమ్మికేకద్దు మనకుచూడనేలేదు యెంతదూరంపో
యినా యెడతెగక అంతదట్టంగా యెక్కువతక్కువలేక మనముపోకమునుపే ముంద
ర ముందర స్వతస్సిద్ధమయివున్నది యిటువంటి బట్టబయలు వున్నాదో లేదో అని యెటు
వంటి మనిషికి సంశయంలేదు యీశరీరాలు బట్టబయలు వలన పుట్టవుగదా కదలినా
మెదలినా వ్యవహారమేలేదు యెటువంటి గడ్డితినేవాడు అయినా యీబట్టబయలు
వలన పుట్టినవనడు అనడుగాని యీశరీరాలు అనేకప్రకారాలుగా వున్నవి యేలాగు ని
ర్మాణాలుఅయె ఓశరీరంవలె ఓశరీరంలేదు యెద్దుఒకతీరుగావున్నది యెనుబోతునకతీ
